


**న్యూస్-9**

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com | www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 3 వెల : 4 ఆదివారం 15 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



- గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం సిద్ధం
- ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు
- ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం
- గురుకులాల బాటను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం
- గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం
- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభం

# చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

/హైదరాబాద్, డిసెంబర్ 14: ఇటీవలే గురుకులాల డైట్? ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నత స్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్? రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్? డైట్‌ను ప్రారంభించారు. ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కొంతవరకు గురుకులాల ప్రభావం తగ్గిందని సీఎం అన్నారు. గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్? ఛార్జీలు పెంచలేదని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక గురుకులాల డైట్ ఛార్జీలు పెంచామని పేర్కొన్నారు. 40 శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్? ఛార్జీలు పెంచడం చరిత్ర అని సీఎం అన్నారు. 16 ఏళ్లలో ఒక్కసారైనా కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని మండిపడ్డారు. పారు. డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నా మన్నారు. విద్యార్థులపై పెడుతున్న పెట్టుబడి ఖర్చు కాదని, భవిష్యత్తులో పునర్‌నిర్మాణం కోసం పెట్టే ఖర్చు అని సీఎం రేవంత్? పేర్కొన్నారు. గురుకులాల్లో మార్పులు తీసుకు వస్తున్నామని, ఇక్కడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం తెలిపారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లలను హాస్టళ్లలో పెడుతున్నారు. మనల్ని నమ్మి తల్లిదండ్రులు పిల్లలను గురుకులాల్లో పెడుతున్నారు. విద్యార్థుల మృతిపై మనం ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా

వివరాలు 2లో

## కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం



- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు
- వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం
- కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : హరీశ్‌రావు

వివరాలు 2లో

## మార్చి 3 నుంచే ఇంటర్ పరీక్షలు!!

- తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!
- పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు
- అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి

వివరాలు 2లో

## సినిమా ఎప్పుడూ భావోద్వేగాల యుద్ధ భూమే..

- దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుంది
- అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కౌంటర్!



/హైదరాబాద్, డిసెంబర్ 14: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి అల్లు అర్జున్‌కు మద్దతుగా మాట్లాడారు. అదే సమయంలో సీఎం రేవంత్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు. "సినిమావాళ్లు చేసేది పక్కా బిజినెస్. హీరోలు డబ్బులు పెడుతు న్నారు. ఆ తర్వాత సంపాదించుకుంటున్నారు. వాళ్లేమైనా సరిహద్దుల్లో సైనికుల వలే యుద్ధాలు చేస్తు న్నారా?" అని నిన్న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.తాజాగా బండి సంజ య్ స్పందించారు. సినిమా ఎప్పుడూ భావో ద్వేగాల యుద్ధ భూమేనని అన్నారు. దేశభక్తి, ఐక్యతను సినిమా ప్రేరేపిస్తుందని తెలిపారు. దేశభక్తి కేవలం సరిహద్దుల్లోనే కాదు, ప్రజల్లో స్ఫూర్తి నింపడంలో కూడా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. అనేక సినిమా పాటలు దేశాన్ని కదిలించాయని గుర్తు చేశారు. అల్లు అర్జున్‌ను కావాలనే అరెస్టు చేశారని, ఆయన విషయంలో పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని బండి చెప్పుకొచ్చారు.

## మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం

తప్పు చేస్తే శిక్షపడాలి : మంత్రి సీతక్క



వివరాలు 2లో

## ఎట్లుండే... తెలంగాణ ఎట్ల అయింది

- ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పిల్లల పోటీ
- గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తోంది.. : కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 14: ఎట్లుండే తెలంగాణ.. ఎట్ల అయింది.. ముఖ్యంగా గురుకుల పిల్లలను చూస్తే బాధేస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. సంక్షేమ పాఠశాలలను సంక్షోభ పాఠశాలలుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. సామాన్య విద్యార్థుల్లో భయాందోళనలు, తల్లిదండ్రులలో ఆవేదన రేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠాలు చెప్పే చోట పాము కాట్లతో పసిబిడ్డల ప్రాణాలు పోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు ఎవరెస్టు వంటి శిఖరాలను అధిరోహిస్తే .. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రి బెడ్లను ఎక్కించారని కేటీఆర్ విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో గురుకుల విద్యాలయాల్లో సీట్ల కోసం పోటీ పడితే ఏడాది కాంగ్రెస్ పాలనలో ఆసుపత్రుల్లో బెడ్ల కోసం పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు అన్నట్టు ఇప్పుడు గురుకులాల బాటపట్టారు. గురుకులాల మొక్కుబడి సందర్శన కాదు.. ఆ విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి. ఫొటోలకు పోజులు ఇవ్వడం కాదు.. పట్టెడు పనికొచ్చే బువ్వ పెట్టి పొట్టలు నింపండి. కెమెరాల ముందు హంగామా చేసుడు కాదు.. గురుకుల బిడ్డల గుండెచప్పుడు



వినండి. మంది మార్బలంతో దండయాత్ర చేయకండి.. గురుకుల సమస్యలను తీర్చే ప్రయత్నం చేయండి అని కేటీఆర్ సూచించారు. చివరకు ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

## నేటి నుంచి గ్రూపు-2 పరీక్షలు

- పూర్తి ఏర్పాట్లు చేసిన అధికారులు
- తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలు



/హైదరాబాద్, డిసెంబర్ 14: రాష్ట్ర వ్యాప్తంగా రేపు, ఎల్లుండి గ్రూప్-2 పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 1,368 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలను ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించనున్నారు. 783 పోస్టుల భర్తీకి 2022 డిసెంబర్ 29న నోటిఫికేషన్ విడుదలైంది. పలు కారణాల వల్ల గ్రూప్-2 పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ నెల 15, 16 తేదీల్లో పరీక్షలను నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. పరీక్షకు హాజరయ్యే వారు హాల్ టికెట్‌తో పాటు ఇటీవల దిగిన పాస్ పోర్టు సైజు ఫొటో, ప్రభుత్వంచే జారీ చేయబడ్డ ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. ఇక మహిళా అభ్యర్థులకు మంగళసూత్రం, గాజుల వరకే అనుమతించనున్నారు. ఇతర ఆభరణాలు ఉంటే అనుమతించమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ చెప్పులే ధరించాలన్నారు.



## అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు

- మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా?
- చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న మహేశ్ కుమార్ గౌడ్

/హైదరాబాద్, డిసెంబర్ 14: సినీ నటుడు అల్లు అర్జున్‌పై తమకు ఎలాంటి కక్ష లేదని, అయినా ఆయన కారణంగా ఓ మహిళ చనిపోతే అరెస్ట్ చేయవద్దా? అని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. చిత్ర పరిశ్రమ చెన్నై నుంచి

వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

## సీఎం రేవంత్‌కు సింధు ఆహ్వానం...



హైదరాబాద్,14: భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, తెలుగు తేజం పీవీ సింధు తన కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న సింధు. తన పెళ్లికి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వానపత్రిక అందించారు.

## చిత్తశుద్ధితో గురుకులాల ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)

చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, సిబ్బందిపై ఉంది. గతంలో డైట్? విషయంలో బిల్లులు రాలేదని నాణ్యత తగ్గిస్తున్నామని చర్చలు వస్తున్నాయి. ప్రతి నెల 10లోపు గ్రీన్‌ఛానల్ ద్వారా అన్ని విద్యాసంస్థలకు సంబంధించిన నిధులు వస్తాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఉచితంగా కరెంట్? ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చాం. ప్రతి రోజు అధికారులు డైట్? తిని, నాణ్యత చూడాలని సూచించామన్నారు. 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశామని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. ఐటీఐల్లో చేరితే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలోనే యంగ్ ఇండియా స్కిల్స్? వర్సిటీ ఉందని గుర్తు చేశారు. స్కిల్స్ వర్సిటీ దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. చిన్నారులతో సీఎం రేవంత్? రెడ్డి కాసేపు ముచ్చటించి, మధ్యాహ్న భోజనం వారితో కలిసి చేశారు.

## మహిళపై చిరుత దాడి

### - తలకు తీవ్ర గాయాలు.. రిమ్స్ ఆసుపత్రికి తరలింపు

ఆదిలాబాద్,డిసెంబర్ 14: ఆదిలాబాద్ జిల్లాలో మరోసారి చిరుత విరుచుకుపడింది. బజార్ హత్నూర్ మండలం డెడ్రాలో బహిర్భూమికి వెళ్లిన మహిళపై చిరుత దాడి చేసింది. చిరుత దాడిలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో బాధపడుతున్న బాధితురాలిని స్థానికులు గమనించి.. చికిత్స నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. బాధితురాలిని భీమాబాయిగా గుర్తించారు. బాధితురాలి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.ఇటీవలే కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ యువతిపై పులి దాడి చేసి ప్రాణాలు తీసిన సంగతి తెలిసిందే. జిల్లాలోని కాగజ్‌నగర్ మండల పరిధిలోని బెంగాలీ క్యాంపు ఆరో నెంబర్ విలేజ్ సమీపంలో గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ కూలీకి వెళ్లింది. పత్తి చేనులో పత్తి ఏరుతుండగా.. పులి వెనక నుంచి అకస్మాత్తుగా దాడి చేసింది. ఊహించని పరిణామం యువతి పులిని ప్రతిఘటించలేక పోయింది. దీంతో పులి మహిళ మెడ భాగంలో తీవ్రంగా దాడి చేసింది. గమనించిన మిగతా కూలీలు కేకలు వేశారు. పులి అక్కడి నుంచి పారిపోయింది. మిగతా కూలీలు ఆమెను ఆస్పత్రికి తరలించారు. తీవ్ర గాయాలు కావడంతో లక్ష్మి ఆస్పత్రికి వెళ్లేలోగా మృతి చెందింది.

## అల్లు అర్జున్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ రావడానికి కాంగ్రెస్ ముఖ్యమంత్రులే కారణమన్నారు.తొక్కిసలాట కారణంగా ఓ పేద మహిళ చనిపోతే చర్యలు తీసుకోవద్దా? అన్నారు. అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగినప్పటికీ చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. చట్ట ప్రకారమే అల్లు అర్జున్‌పై కేసు పెట్టారని, అరెస్ట్ చేశారని, ఆ తర్వాత కోర్టు బెయిల్ (మధ్యంతర) కూడా ఇచ్చిందన్నారు. ఏ నటుడిపై కూడా కాంగ్రెస్ పార్టీకి కోపం లేదన్నారు. తమకు సినిమా వారి పట్ల ప్రేమే ఉందన్నారు.సినిమా తారలపై కేసులు అన్నీ



చట్టం పరిధిలోనివే అన్నారు. అల్లు అర్జున్‌పై పెట్టిన కేసును కాంగ్రెస్ పార్టీకి ఆపాదించవద్దని కోరారు. దీనిని అధికార పార్టీకి ఆపాదించే ప్రయత్నం తెలంగాణ బీజేపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

# హనుమకొండలో ముకుంద జ్యువెలర్స్ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

- అంగరంగ వైభవంగా ప్రారంభమైన ముకుంద జ్యువెలర్స్







హనుమకొండ (ప్రతినిధి, డిసెంబర్ 14 ): మొట్టమొదటి సారిగా హనుమకొండలో జ్యువలరీ ఫ్యాక్టరీ అవుట్ లెట్ నూతన బ్రాంచ్ ముకుంద జ్యువెలర్స్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ముకుంద జ్యువెలర్స్ ప్రతినిధులు మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ KPHP, కొత్తపేట, సోమాజిగూడ, ఖమ్మం నందు తమ బ్రాంచ్లను ప్రారంభించామని, మేము ఊహించిన దానికంటే ఎక్కువ సక్సెస్ కావడంతో నేడు హనుమకొండలో తమ ఇంకో నూతన బ్రాంచ్ ను ప్రారంభించడం జరిగిందని సంస్థ ఎండి నరసింహారెడ్డి తెలిపారు. మమ్మల్ని ప్రోత్సహిస్తున్న కస్టమర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి నిఖితారెడ్డి, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యం గురుకుల పాలిట శాపం

- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన హరీశ్‌రావు
- వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రుల్లో కలవరం
- కనీసం నాణ్యమైన ఆహారాన్ని కూడా అందించలేరా..? : హరీశ్‌రావు

/హైదరాబాద్, డిసెంబర్ 14: విద్యార్థుల ఆరోగ్యాలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తద్వారా విద్యార్థులు ప్రాణాలు సంకటంగా మారాయని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని తెలిపారు. మంచి



ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి వారికి చికిత్స అందించారని పేర్కొన్నారు. నాలుగు రోజులు గడిచినా అయినా వారు పూర్తి ఆరోగ్యవంతులు కాలేదు. విద్యార్థిని లీలావతిని నిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారని తెలిపారు. తోటి విద్యార్థులతో ఆడుతూ, పాడుతూ బడిలో పాఠాలు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారి.. మౌనంగా ఇలా నిమ్స్ ఆసుపత్రి బెడ్‌పై ఉండటం చూస్తే మనసు కలిచివేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్థిని త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది అని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. వాంకిడి గురుకుల విద్యార్థులకు చికిత్స అందించడంలో జరిగిన వైఫల్యం ఇక్కడ కనిపిస్తున్నది. మొన్న శైలజ మృతికి ప్రభుత్వం కారణం అయ్యింది. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు? రాష్ట్ర వ్యాప్తంగా కాదు, కనీసం సొంత జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలను సైతం పట్టించుకోని నిర్లక్ష్యపు ముఖ్యమంత్రి ఈ రేవంత్ రెడ్డి. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అభం శుభం తెలియని విద్యార్థులకు శాపం అవుతున్నదని ప్రాణాలను బలిగొంటుందని రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని సార్లు చెప్పినా అర్థం కావడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. విద్యా మంత్రి, ఎస్సీ, ఎస్టీ మంత్రి కూడా రేవంత్ రెడ్డి. ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖల నిర్వహణలో వైఫల్యం. చూడడానికి వెళ్తే ప్రతిపక్ష నాయకులను అడ్డుకుంటారు. సబితా ఇంద్రా రెడ్డిని, సత్యవతి రాథోడ్‌ని అరెస్టు చేశారు. ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంపై ఉన్న ధ్యాస, కనీసం జిల్లాలో ఉన్న పిల్లల భవిష్యత్తుపై లేదా? నిన్న నల్గొండ %-% కేతేపల్లి మండలం గురుకులంలో ఐదో తరగతి చదువుతున్న నీలం సాయి గణేష్ పాము కాటుకు గురయ్యాడు. ఆసుపత్రి పాలయ్యాడు. ఫుడ్ పాయిజన్ కేసులు, కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాక్‌లు నిత్య కృత్యం అవుతున్న ప్రభుత్వం ముద్దు నిద్ర వీడడం లేదు. ఇప్పటి వరకు 49 మంది విద్యార్థులు చనిపోతే ఉలుకు లేదు పలుకు లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ

- నిరుద్యోగులకు డిప్యూటీ సీఎం తీపి కబురు

హైదరాబాద్, డిసెంబర్ 14: నిరుద్యోగులకు తెలంగాణ డిప్యూటీ సీఎం, మంత్రి మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారు. త్వరలోనే 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ వేస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈరోజు రాష్ట్రవ్యాప్త ఒకరోజు హాస్టల్ తనిఖీ కార్యక్రమంలో భాగంగా ఖమ్మం, మధిర, బోనకల్‌లోని సంక్షేమ, గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని సంక్షేమ వసతి గృహాల్లో కొత్త మెనూను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. 10 సంవత్సరాలుగా మెస్, 16 సంవత్సరాలుగా కాస్మోటిక్స్ ఛార్జీలలో పెరుగుదల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామన్నారు. అలాగే త్వరలో 6వేల పోస్టులతో మరో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్నారు.

## మార్చి 3 నుంచే ఇంటర్ పరీక్షలు!!

- తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!
- పరీక్షల తేదీలపై కసరత్తు చేస్తున్న అధికారులు
- అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయి



హైదరాబాద్, డిసెంబర్ 14: ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరించాయి. వచ్చే వారంలో అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.. మార్చిలో పరీక్షలు నిర్వహించాలని, ఆ నెలాఖరులోగా అన్ని పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభిచనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది.

## ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోంది

- ప్రధాని మోదీపై అసదుద్దీన్ ఆగ్రహం
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 26 చదవాలని ప్రధానికి సూచన

/హైదరాబాద్, డిసెంబర్ 14: దేశ ప్రజలకు మతస్వేచ్ఛ ఉందని ఆర్టికల్ 26 చెబుతోందని, మతపరమైన, స్వచ్ఛంద సేవా కార్యకలాపాల కోసం సంస్థలను ఏర్పాటు చేసే స్వేచ్ఛను ఈ ఆర్టికల్ దేశ ప్రజలకు ఇచ్చిందని హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. కానీ ప్రధాని మోదీ మాత్రం వక్ఫ్ బోర్డుతో రాజ్యాంగానికి సంబంధం లేదని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇలాంటి వ్యాఖ్యలు చేసేముందు ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 26ను చదువుకోవాలని సూచించారు. ఇంతకీ ప్రధానికి రాజ్యాంగ పాఠాలు చెబుతోంది ఎవరో చెప్పాలని ఎద్దేవా చేశారు. బలముంది కదా అని వక్ఫ్ ఆస్తులను బలప్రయోగంతో దోచేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ భుజానికి ఎత్తుకున్న జాతీయవాదమనేది సాంస్కృతికపరమైది కాదని... అది మతపరమైనదన్నారు. మసీదుల వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి... మూకదాడుల ద్వారా దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మైనార్టీలు అధికారాన్ని కలిగి ఉండడాన్ని ఎవరూ ఇష్టపడడం లేదని వాపోయారు.

## మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం

- తప్పు చేస్తే శిక్షపడాలి: మంత్రి సీతక్క



హైదరాబాద్, డిసెంబర్ 14: జర్నలిస్ట్ రంజిత్‌పై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నామని, తప్పు ఎవరు చేసినా ఉపేక్షించేది లేదని తెలంగాణ మంత్రి సీతక్క అన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే అన్నారు. ఇటీవల మోహన్ బాబు తన ఇంట్లో ఓ జర్నలిస్ట్‌పై దాడి చేశారు. ఈ ఘటనపై మంత్రి స్పందించారు.దాడిలో గాయపడిన జర్నలిస్ట్ వైద్య ఖర్చులను మోహన్ బాబు భరించాలన్నారు. జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తమది ప్రజా ప్రభుత్వమని, జర్నలిస్ట్‌లపై దాడులకు చోటు లేదన్నారు. జర్నలిస్ట్‌ల రక్షణకు నిర్ణయాలు తీసుకుంటామన్నారు.

# విద్య రంగ సమస్యల పరిష్కారానికై పి.డి.ఎస్.యు. ఛలో అసెంబ్లీ

-PDSU రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు

-కె.యు.లో "వాల్ పోస్టర్స్" ఆవిష్కరణ




**వరంగల్:** విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న నిర్వహించే "ఛలో అసెంబ్లీ" కార్యక్రమంలో విద్యార్థులంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. శనివారం కాకతీయ యూనివర్సిటీలో పి.డి.ఎస్.యు.తెలంగాణ రాష్ట్ర కమిటీ ముద్రించిన "ఛలో అసెంబ్లీ" వాల్ పోస్టర్స్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన సంవత్సర కాలం పూర్తి చేసుకున్నప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని,నేటికీ విద్యారంగానికి కనీసం విద్యాశాఖ మంత్రిని కేటాయించలేదని, చిత్తశుద్ధితో రాష్ట్ర విద్య వ్యవస్థను గాడిన పెట్టే చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

డిమాండ్స్:- 1)రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలి.
2)రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి.
3) ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలను, విద్యార్థుల ఆత్మహత్యలను నివారించాలి.
4) పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ ఛార్జీల బకాయిలను విడుదల చేయాలి. 5)ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి.
6) ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.
7)పిజీ ,డిగ్రీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలి.
8) అమ్మ ఆదర్శ పాఠశాలలోని అసంపూర్ణ భవన నిర్మాణాలు, గురుకుల, సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవన నిర్మాణాలు పూర్తి చేయాలి. 9) ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి. 10)జిల్లాలోని నూతన జేఎన్టీయూ సబ్ క్యాంపస్ లలో మౌళిక వసతులు, సొంత భవనాలు ఏర్పాటు చేయాలి. 11)యూనివర్సిటీ విద్యార్థుల మెస్ బకాయిలన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకురాలు కావ్య, కాకతీయ యూనివర్సిటీ నాయకులు అనూష,సాధన, పృధ్విరాజ్ ,పవన్ కళ్యాణ్, దుర్గాప్రసాద్, అరవింద్, కృష్ణ, నరేష్, రాజ్ కుమార్, సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు తో భవిష్యత్తు లో ఏదైనా సాధించవచ్చు

**విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి: మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్**



**పెద్దపల్లి / మంచిర్యాల, చేరాలరవీందర్, డిసెంబర్ -14( న్యూస్ 9):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన మెను పట్టిక విధానం లో విద్యార్థుల కు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలనే ఉద్దేశ్యం తో రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు ఆశ్రమ పాఠశాలలు మోడల్ స్కూల్స్ లలో కామన్ మెన్యూ కార్యక్రమం అమలు లో భాగంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్. ఇతర ప్రభుత్వ అధికారులతో కలిసి పోస్ట్ మెట్రిక్, ఎస్టి బాయ్స్ హాస్టల్ బైపాస్ రోడ్, మంచిర్యాల లో హాజరై విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ.... విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ మరియు మంచి నడవడికతో టీచర్ లు చెప్పే పాఠలు, మంచి విషయాలు శ్రద్ద గా విని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. జీవితంలో మంచిగా చదవడం వల్ల ఏదైనా సాధించవచ్చు అని ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. పాఠశాల మరియు రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎలాంటి పొరపాట్లు జరగకుండా పరిశుభ్రత విషయం లో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వంటకు ఉపయోగించే నీటి ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు, స్కూల్ టీచర్స్, హాస్టల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన శ్రీ దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -14 ( న్యూస్ 9):** మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శనివారం శ్రీ దత్తాత్రేయ స్వామి నవరాత్రి ఉత్సవములు ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు జరిగిన ఈ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ఆలయంలో జరిగే దైవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. షష్టి తిథి నుండి పౌర్ణమి తిథి వరకు జరిగిన నవరాత్రి ఉత్సవాల్లో చివరి రోజు హెూమగుండం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అలాగే చిన్న రోజు అనఘా దేవి వ్రతాన్ని నిర్వహించారు. దూర్వాస మహర్షి అంబరీసున కు ఇచ్చిన శాపములను విష్ణుమూర్తి గ్రహించి అనేక అవతారంలో స్వీకరించారు. వాటిలో శ్రీ దత్తాత్రేయ అవతారం ఒకటి. ముఖ్యంగా ఈ అవతార ఉద్దేశము ప్రజలు సులభంగా మోక్షము పొందుటకు యోగాభ్యాసమును అభివృద్ధి పరచుట కొరకై అవతరించిన అవతారమే శ్రీ దత్తాత్రేయ అవతారం. మార్గశిర శుద్ధ పౌర్ణమి రోజున శ్రీ దత్తాత్రేయ స్వామి జన్మదినం. శ్రీ దత్తాత్రేయ అవతారము శాశ్వతముగా నిలిచే అవతారము. ఆ క్రమంలో పిఠాపురంలో శ్రీపాద శ్రీ వల్లభునిగా, కరంజాలో శ్రీ నరసింహ సరస్వతిగా, షిరిడి లో శ్రీ సాయినాథునిగా అవతరించి జనులకు సుఖసంపదలను ప్రసాదిస్తున్నారు. రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు 9 రోజులపాటు ప్రత్యేకంగా భజన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని అన్ని వాడల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తొమ్మిది రోజులపాటు ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. అలాగే నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్వగ్రామం అయిన ధన్వాడలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ ప్రాంగణంలో హెూమంలో శ్రీను బాబు దంపతులు పాల్గొన్నారు. ఈ ఆలయంలో శ్రీధర్ బాబు తల్లి జయమ్మ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పురవీధుల గుండా శ్రీ దత్తాత్రేయ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. నవరాత్రి ఉత్సవములు అనంతరం అష్టమి తిథి రోజు శ్రీ అనగా దేవి వ్రత కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ పూజారి కొల్లారపు వెంకట రాజం తెలిపారు. చివరి రోజు అన్నదాన కార్యక్రమాన్ని లోకే మనోహర్, లోకే శరత్, మంథని రాహుల్ లు ఏర్పాటు చేశారు.



# జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాం





ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా - 08 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 4160 పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు- 34, యమ్.వి.ఓ.పి. కేసులు- 29, (రూ.1,08,95,000/-) క్రిమినల్ కేసులు-2636 మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు- 22, (రూ.18,56,000/- ), ఎలక్ట్రిసిటీ పి.ఎల్.సి. కేసులు- 542, బి.యస్.యన్.యల్. కేసులు-10 పరిష్కరించడం జరిగింది.

**వరంగల్:** జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ- వరంగల్ చైర్మన్స్ బి.వి.నిర్మలా గీతాంబ, బి.అపర్ణాదేవి ఈ రోజు అనగా తేదీ:14.12.2024 రోజున న్యాయ సేవా సదనము భవనములో "జాతీయ లోక్ అదాలత్" ను ప్రారంభించారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు జి.ప్రేమలత, మనీషా శ్రావణ్ ఉన్నమ్, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - కార్యదర్శి యం.సాయి కుమార్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - కార్యదర్శి క్షమాదేశ్ పాండే మరియు ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, డి.సి.పి.ఈస్ట్ జోన్ పి.రవీందర్ రావు, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్, వరంగల్ చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, హనుమకొండ జిల్లా ఛీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీకాంత్ మరియు ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్ధం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.వి.నిర్మలా గీతాంబ మాట్లాడుతూ "రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు హాజరయి కేసును పరిష్కరించుకోవాలని తెలియజేశారు. కోర్టు చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్




ను వినియోగించుకోవాలని సూచించారు.

హనుమకొండ జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణా దేవి మాట్లాడుతూ "స్నేహపూరిత వాతావరణం లో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీ పడాలని కక్షిదారులకు సూచించారు.

వరంగల్ జిల్లా అదనపు జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ "జాతీయ లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవడం వల్ల కక్షిదారులకే శుభదాయకమని తెలిపారు. కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ "రాజీ పడదగు కేసులలోని కక్షిదారులు కోర్టు చుట్టూ తిరగకుండా జాతీయ లోక్ అదాలత్ లో తమ కేసులను ఉపసంహరించుకోవాలని తెలిపారు.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో 2017 లో విడిపోయి, విడివిడిగా ఉంటున్న వైవాహిక జంటను వరంగల్ మీడియేషన్ సెంటర్ ద్వారా నాలుగు దఫాలుగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి, తిరిగి వారి వైవాహిక జీవితం కలిసి కొనసాగేలా నచ్చజెప్పి ఒక్కటిగా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వధూవరులు సంతోషంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముందు దండలు మార్చుకొని స్వీట్లు తినిపించుకోవడం జరిగింది.

హన్మకొండ జిల్లా వ్యాప్తంగా-08 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 6303, పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు- 09, యమ్.వి.ఓ.పి. కేసులు-41, (రూ.2,65,40,000 /-), క్రిమినల్ కేసులు-435, మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు-20, (రూ.27,51,000/- ) పరిష్కరించడం జరిగింది.

ఈ జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో-08, నర్సంపేట- 01 బెంచీలను, హన్మకొండ జిల్లాలో- 07 , పర్కాలలో- 01 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో - 08, హన్మకొండ జిల్లాలో-08 బెంచీలను ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఏ.పి.జి.వి.బి. బ్యాంక్ ఆధ్వర్యంలో 700 మంది కక్షిదారులకు పులిహెూర ప్యాకెట్లను అందించడం జరిగింది.ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ గురుకులాలలో ఒకే విధమైన ఆహారం అందించాలని డైట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది

**- రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**
**- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**
**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**మంథని /భూపాలపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్ -14 ( న్యూస్ 9 ):** రాష్ట్రవ్యాప్తంగా నాణ్యత పరిణామాలు ఉండాలని యూనిఫామ్ గా ఉండే విధంగా అన్ని హాస్టల్స్ ఒకే విధమైన ఆహారం అందజేసే డైట్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించినట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం గాంధీనగర్ లోని మహాత్మ జ్యోతి బాపులే వసతి గృహంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణరావు,జిల్లా కలెక్టర్,రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి నూతన డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్లో ఉంటున్న విద్యార్థినిలకు,తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. మన ఆరోగ్యం రాష్ట్ర ప్రజల ఆరోగ్యం బాగుండాలని అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం చదువుకు,విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. బాగా చదువుకోవాలని అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని విద్యార్థులు ఇంగ్లీష్ భాగం మాట్లాడుతున్నారని తల్లిదండ్రులు పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడుతుంటే ఎంతో సంతోషిస్తున్నారని తెలిపారు. పౌష్టికాహారానికి సంబంధించి గడిచిన పది సంవత్సరాల కాలంలో డైట్ చార్జీలు పెంచలేదని తెలిపారు. తమ ప్రభుత్వం పిల్లల ఉజ్వల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు.వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... యావత్ రాష్ట్రంలో అన్ని గురుకులాలు సంక్షేమ హాస్టల్లో పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించేందుకు డైట్ ప్లాన్ రూపొందించినట్లు తెలిపారు. పిల్లలు ఎదగాలి శారీరకంగా బలంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 40% డైట్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. నెలకు ఆరుసార్లు మాంసాహారంతో కూడిన ఆహారంతో పాటు మెనూలో మార్పు తీసుకురావాలని 10 సంవత్సరాల తర్వాత డైట్ చార్జీలు ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు. పిల్లలు చదువుతున్నారని ఆ పిల్లలు సురక్షితంగా



ఆరోగ్యవంతంగా ఉండాలని సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పేద కుటుంబాల పిల్లలను కాపాడుకునే పెంచడమే కాకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మాణం చేపట్టినట్లు



బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు డైట్ చార్జీలు 40% పెంచినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధంగా ఉండే విధంగా ప్రవేశం పెట్టినట్లు తెలిపారు. విద్యార్థులతో భోజనం చేసి నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గత పది సంవత్సరాలు డైట్ చార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని కాస్మోటిక్ చార్జీలను రెండు వందల శాతం పెంచినట్లు తెలిపారు. పిల్లల భవిష్యత్తు కొరకు ఈ రాష్ట్ర ప్రభుత్వం చార్జీలు తెలిపారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రభుత్వం సహకారాలు కల్పిస్తున్నట్లు గత పది సంవత్సరాల్లో పెంచనటువంటి చార్జీలను తమ ప్రభుత్వం పెంచినట్లు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్యార్థులు తరఫున అభినందనలు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరే,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,బిసి సంక్షేమ అధికారి శైలజ,ఆర్డీవో మంగీలాల్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ క్యారల్స్ ప్రారంభం ఐ ఎం ఐ ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్



**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -14( న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారల్స్ ను అట్టహాసంగా ప్రారంభించారు. శనివారం మంథని మండలంలోని ఆరెంద, మల్లారం, శాస్త్రులపల్లి గ్రామాల్లో క్రిస్మస్ క్యారల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకులు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. క్రీస్తు జన్మ ప్రాముఖ్యతను విశ్వాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ మిషన్స్ ఇండియా ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్, పాస్టర్లు వల్లూరి ప్రభాకర్, దూడ మహేష్, మంథని మార్క్, గద్దల రాజేష్, సంఘ పెద్దలు ఎంకే జోసఫ్, మంథని ప్రసాద్, అందే రమేష్, రామగిరి కుమార్, నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో లో అక్రమంగా రవాణా చేస్తున్న 06 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

**- టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్ కుమార్**



**పెద్దపల్లి, చేరాల రవీందర్ డిసెంబర్ - 14 (న్యూస్ 9):** రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న మరియు టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి మంచిర్యాల జిల్లా సీసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కార్నర్ వద్ద, మంచిర్యాల నుండి చెన్నూర్ వైపుగా ఆటో (%ూ15ు% 2214 ) ద్వారా అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తి ని అదుపులోకి తీసుకుని, ఆటోలో తరలిస్తున్న సుమారు 6 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాటి విలువ సుమారు 18,000/- రూపాయలు. స్వాదినపరుచుకున్న 06 క్వింటాళ్ల పిడిఎఫ్ రైస్, ఆటో మరియు నిందితుడు వారణాసి అశోక్ (22) ను తదుపరి విచారణ నిమిత్తం సీసీసి నస్పూర్ పోలీస్ స్టేషన్ కు అప్పగించడం జరిగింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రేవంత్ కు హరీశ్ రావు ఫీవర్

**- హాస్టల్ ను సందర్శించిన హరీశ్ రావు**
**- ఆ వెంటనే నిధులు విడుదల చేసిన సర్కార్**
**- కృతజ్ఞతలు తెలుపుతున్న హాస్టల్ వార్డెన్స్**





**సిద్దిపేట :**

హరీశ్ రావు అంటే అట్లా ఉంటది మరీ.. హరీశ్ రావు ఎక్కడ కాలు పెడితే అక్కడ ఆ పనులు పూర్తి కావాల్సిందే. అది అధికారంలో ఉన్నా... ప్రతిపక్షంలో ఉన్న. ప్రతిపక్ష నాయకుడిగా నిత్యం రాష్ట్ర ప్రజల సమస్యలపై పోరాడుతూనే ఉన్నాడు. తాజాగా సిద్దిపేటలోని సమీకృత బాలుర వసతి గృహాన్ని హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, హాస్టల్ వార్డెన్స్ వారి బాధలు చెప్పుకున్నారు. వారి బాధలకు చలించిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. 16న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో హాస్టల్ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తానని అన్నారు. రేవంత్ కు హరీశ్ రావు ఫీవర్ పట్టుకుంది. విషయం తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ అన్నింటికీ పెండింగ్ నిధులు, మెస్ బిల్లులు విడుదల చేశారు. దీనిపై హాస్టల్ వార్డెన్స్, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ హరీశ్ రావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంపై హరీశ్ రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేయడం, సమస్యలను పరిష్కరించడం తన ప్రథమ కర్తవ్యమన్నారు. రోజూ కొంతమందికైనా నా వల్ల లాభం కలగాలన్నది నా కోరిక. అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్న నేనెప్పుడూ ప్రజల మధ్య ఉండటాన్ని ఇష్టపడతానని చెప్పారు. మున్ముందు కూడా కాంగ్రెస్ హామీలు అమలు చేసే సీఎం ని వదిలిపెట్టనని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తేవాలని, ప్రభుత్వంతో కొట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

# సిద్దిపేటలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు




**- ఈ నెల 23, 24, 25 తేదీల్లో నిర్వహణ**
**- రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథిగా గవర్నర్ హాజరు**
**- ఏబీవీపీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి**
**- రాష్ట్ర మహాసభల స్వాగత సమితి చైర్మన్ తాటిపల్లి అశోక్**
**- సిద్దిపేటలో విలేకరుల సమావేశం**




**సిద్దిపేట :**

సిద్దిపేటలో ఈ నెల 23, 24, 25 తేదీలలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర మహాసభల స్వాగత సమితి చైర్మన్ తాటిపల్లి అశోక్ తెలిపారు. శనివారం సిద్దిపేటలో కమిటీ సభ్యులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 1949 జూలై 9న కేవలం ఐదు మంది విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ నేడు 50 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా అవతరించిందన్నారు. బాధ్యతాయుతమైన భారత పౌరులుగా నేటి విద్యార్థులను తయారు చేయడం కోసం జ్ఞానం శీలం, ఏకత అనే ఆదర్శాలతో వ్యక్తి లో పరివర్తన తీసుకువచ్చి ఈ దేశానికి పూర్వ వైభవం తీసుకురావడానికి ఏబీవీపీ పని చేస్తున్నదన్నారు. అనంతరం ఏబీవీపీ మూడు రాష్ట్రాల క్షత్రియ సంఘటన కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ ఏబీవీపీ విద్యా రంగ సమస్యలపై, దేశ సమస్యలపై, సామాజిక సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నదన్నారు. విదేశీయులు తయారు చేసిన విద్యారంగాన్ని ప్రక్షాళన చేయాలని విద్యార్థి పరిషత్ చేసిన ఉద్యమాల ఫలితంగా నేడు జాతీయ విద్యా విధానం అమల్లోకి వచ్చిందన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేయాలని ఏబీవీపీ గత 70 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నదని, దాని ఫలితంగా 370 ఆర్టికల్ ను రద్దుచేసి జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో విలీనం చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఏబీవీపీ కీలక పాత్ర పోషించిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మెదక్ జిల్లాలోని సిద్దిపేటలో జనవరి 2009లో ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు జరిగాయనీ, ఇప్పుడు మళ్లీ ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలకు సిద్దిపేట వేదిక కానుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభల కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా వచ్చి ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రం లోని నలుమూలల నుండి వచ్చే విద్యార్థులకు, విద్యార్థి నాయకులకు సిద్దిపేట సాదర స్వాగతం పలకనుందన్నారు. ఈ సమావేశాల్లో స్కాలర్షిప్, రియింబర్స్ మెంట్ సకాలంలో విడుదల చేయించడానికి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాష్ట్ర మహాసభల్లో పాల్గొనే విద్యార్థులు సిద్దిపేట నుండే "డ్రగ్ ఫ్రీ క్యాంపస్" కోసం సంకల్పం తీసుకోనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర మహాసభల స్వాగత సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సువిద్య పాఠశాలలో షటిల్ టోర్నమెంట్ను ప్రారంభించిన దుద్దిల్ల శ్రీనుబాబు






**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్ -14(న్యూస్ 9):** మంథని నియోజకవర్గం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం కేంద్రం లోని సువిద్య పాఠశాల లో శనివారం మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ ను రాష్ట్ర ఐటి మంత్రి సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు ప్రారంభించి, క్రీడాకారులతో షటిల్ ఆడి క్రీడాకారులను ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ నిర్వహించడ%శీ% అభినందనీయమన్నారు. తల్లిదండ్రుల, గురువల ప్రోత్సాహంతోనే ఎదుగుతారని, క్రీడలలో గెలుపు, ఓటములు సహజమని, క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పోటీల్లో ఓటమి చెందినప్పటికీ ఆత్మవిశ్వాసం కోల్పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకంతో పేదల సొంతింటి కల సాకారం



**- 37వ వార్డు కౌన్సిలర్ సాకీ బాల్ లక్ష్మీ ఆనంద్**
**- ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన**

**సిద్దిపేట :**
ఇందిరమ్మ పథకం తో పేదల సొంతింటి కల సాకారమవుతుందని 37వ వార్డు కౌన్సిలర్ సాకీ బాల్ లక్ష్మీ ఆనంద్ అన్నారు. శనివారం సిద్దిపేట 37వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ గుజ్జరి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కురుమ భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్..

**హైదరాబాద్:** కోకాపేటలో నిర్మించిన కురుమ విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ – దొడ్డి కొమురయ్య కురుమ భవన్ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డిని కురుమ సంఘం పెద్దలు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య పోరాటాలను స్మరించుకున్నారు. రజాకార్లను గ్రామాల్లోకి రాకుండా, దొరల పెత్తనాన్ని అడ్డుకోవడానికి దుడ్డ కర్రల సంఘం పెట్టి పోరాడిన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. చాకలి ఐలమ్మ పేరును యూనివర్సిటీకి పెట్టినట్టుగానే, దొడ్డి కొమురయ్యని శాశ్వతంగా గుర్తుండిపోయేలా మంత్రివర్గ సహచరులతో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటామన్నారు. దొడ్డి కొమురయ్య భవన ప్రాంగణం ఒక విద్యా వేదిక కావాలి. విజ్ఞానం పంచాలి. కురుమ సోదరులకు విద్య కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. జనాభా ప్రాతిపదికన ఫలాలు అందాలన్న సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన 98 శాతం మేరకు పూర్తయిందని ముఖ్యమంత్రి చెప్పారు. మిగిలిన రెండు శాతం పూర్తయితే దేశానికే ఆదర్శంగా నిలిచే ఈ కులగణన తెలంగాణ ప్రజల మెఘా హెల్త్ ప్రొఫైల్గా మారుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లుగా వెల్లడిస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని వివరించారు. రుణమాఫీ, వరికి బోనస్, ఉచిత విద్యుత్, రూ.500 కే సిలిండర్, పేదలకు వైద్య సౌకర్యాలు అందించడం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎక్కువగా బలహీన వర్గాలకు అందాయని చెప్పారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ , హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కర్నాటక రాష్ట్ర మాజీ మంత్రి హెచ్ ఎం రేవణ్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలి

- పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి
- ప్లాస్టిక్ కు బదులు స్టీల్ బాటిల్స్ వాడాలి
- మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్
- మైనార్టీ రెసిడెన్నియల్, జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో న్యూ కామన్ డైట్ మెనూ ప్రారంభం




**సిద్దిపేట :**

ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్ అన్నారు. శనివారం సిద్దిపేట తెలంగాణ మైనారిటీ బాలికల రెసిడెన్షియల్, మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో న్యూ కామన్ డైట్ కామన్ మెనూను కమిషనర్ ఆశ్రీత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి, మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రపటాలకు పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన చమంతటా పర్యావరణాన్ని కలుషితం చేస్తున్న వాటిలో ప్లాస్టిక్ ఒకటని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. మానవాళికి సరిప డా చెట్లు లేకపోవటం వలన కాలుష్యం విపరీతంగా పెరిగిపోయిందని కావునా ప్రతి ఒక్కరం కూడా విరివిగా మొక్కలు నాటాలన్నారు. ఆక్సిజన్ అధికంగా అందచేసే మొక్కలు నాటాలని సూచించారు. గృహాల వద్ద ఉండే మొక్కలకు ప్రతి నీరు పోయాలని, ప్రతి ఒక్క విద్యార్థిని ఒక మొక్కని స్నేహితుడిగా భావించి మొక్క చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలన్నారు. తడి, పొడి, హానికర చెట్లపై అవగాహన కల్పించారు. విద్యార్థుల వద్ద ప్లాస్టిక్ బాటిల్ లు ఉండటం గమనించి వెంటనే స్టీల్ బాటిల్ లను తెప్పిస్తాను వాడతారా అని అడిగారు. వెంటనే విద్యార్థుల నుండి సానుకూల స్పందన రావడంతో మున్సిపల్ అధికారులకు చెప్పి బాటిళ్లను వెంటనే విద్యార్థులకు అందచేయాలని ఆదేశించారు. అనంతరం వంట సామాగ్రి భద్రపరిచే గదిని, భోజనశాల, వంటశాల, విద్యార్థుల తరగతి గదులను పరిశీలించారు. వంటగదిని, భోజనశాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ లు జ్యోత్స్నదేవి,శ్రీలతలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





మాట్లాడుతూ వంట మార్గదర్శకాలు, సరఫరాల సదుపాయాలు, నిల్వ నిర్వహణ, వంటగది ప్రామాణిక నిర్వహణ మార్గదర్శకాలు, వంట గదికి సంబంధించిన హ్యాండ్ బుక్ ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రపం

# ఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపిన జిల్లా బీసీ సంఘం

**కోరుట్ల డిసెంబర్ 14:** రాజ్యసభ ఎంపీగా ఆర్.కృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికైన సంధర్భంగా ఆర్.కృష్ణయ్య కి జగిత్యాల జిల్లా బి.సి సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపి అందరికి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరిపిన నాయకులు శనివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో స్వీట్లు పం చిపెట్టి సంబరాలు జరిపినారు. బి.సి సంక్షేమ సం ఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారా యణ మాట్లాడుతూ ఆ ర్.కృష్ణయ్య కి కృతజ్ఞతలు తెలియ జేశారు. రాజ్యసభ ఎంపీ గా ఆర్. కృష్ణయ్య మరోసారి ఏక గ్రీవం అయ్యారు.శుక్రవారం రిటర్నింగ్ ఆఫీ సర్ నుంచి నియామకపత్రం అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు అభినందనలు తెలియజేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్న జగిత్యాల జిల్లా బీసీ సంఘం నాయ కులు ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య తనపై నమ్మకం ఉంచి రా జ్యసభ సభ్యులుగా తనకు అవకాశం కల్పిం చినందుకు ప్రధాని నరేం ద్ర మోడీ కేంద్ర హెూంశాఖ మంత్రి అ మిత్ షా బీజేపీ అధ్యక్షులు జేపీ నడ్డా ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. గత 45 సంవత్సరాలుగా తాను బీసీలకు చేస్తున్న సేవలను గు ర్తించి తనకు రాజ్యసభ సభ్యులుగా అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావి స్తున్నట్టు వెల్లడించారు.పార్లమెంట్లో బీసీ బిల్లు పెట్టి బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ఉ ద్యమం నేడు కీలక దశకు చేరుకున్నదని వివరించారుదేశ ప్రధాని మోడీ పార్లమెం ట్లో బీసీ బిల్లుకు అనుకూలంగా ఉన్నారని వివరించారు. రెండు తెలుగు రాష్ట్రా లలో బీసీలకు అందుతున్న సంక్షేమ పథకాలు యావత్ భారతదేశం మొత్తం అందేలాగా నరేంద్ర మోడీతో చర్చించి రూట్ మ్యాప్ ఖరారు చేసామని ఆయ న స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో జగిత్యాల జిల్లా బి.సి ఎస్సీ ఎస్టీ నాయ కులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల ల క్ష్మీనారాయణ బి.సి యువ జన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరు పురం రాంచందర్ బి.సి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండు గుల వంశీ బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచ కొండ రోజా (న్యాయవాది),బీసీ సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్ బి.సి నియోజకవర్గ అధ్యక్షురా లు బండపెల్లి మల్లీశ్వరి యూత్ కో-ఆ ర్డినేటర్ హృషికేష్ గంగారెడ్డి భూపె ల్లి లక్ష్మణ్ జక్కుల రాజశేఖర్ సంద రమేష్ పోతు ప్రవీణ్ బెజ్జంకి సతీ ష్ దుమాల గంగారాం బోనగిరి కిష న్ బి.సి నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సాయం చేయడం సంతోషంగా ఉంది






- కానిస్టేబుల్ మహేందర్ వర్మ
- మిట్టపల్లి సురభి ఆస్పత్రిలో రోగులకు పండ్లు, దుప్పట్ల పంపిణీ

**సిద్దిపేట :**

రోగులకు సాయం చేయడం సంతోషంగా ఉందని కానిస్టేబుల్ మహేందర్ వర్మ అన్నారు. సిద్దిపేట మిట్టపల్లి శివారులో గల సురభి ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పేషేంట్లకు,వారి సహాయకులు, ఆస్పత్రి సిబ్బంది తో కలిసి కానిస్టేబుల్ మహేందర్ వర్మ దాదాపు 150 మందికి దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల నుంచి చలి తీవ్రత పెరగడంతో ఉదయం పది గంటల వరకు ప్రజలు ఇంట్లోనుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. ఇలాంటి సమయంలో వివిధ వ్యాధులతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు దుప్పట్లు పంపిణీ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.పండ్లు దుప్పట్లు పంపిణీ చేసిన మహేందర్ వర్మ చల్లగా ఉండాలని రోగులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సురభి డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్,పీఆర్వో పర్శరాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



**ఇబ్రహీంపట్నం** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వీర పట్నం శాఖ ఆధ్వర్యంలో స్థానిక %దీజ% హాస్టల్ ముందు ఏబీవీపీ 43వ మహాసభల గోడ పత్రిక ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దొంతగొని శివ కృష్ణ మాట్లాడుతూ “అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అన్నారు.వ్యక్తి నిర్మాణం ద్వారానే జాతీయ పునర్నిర్మాణం సాధ్యం అనే ఉద్దేశ్యంతో పనిచేస్తూ వివేకానందుని స్ఫూర్తితో, అంబేద్కర్ ఆశయ సాధనలో విద్యార్థులను జాతీయవాదులుగా చేస్తున్న విద్యార్థి సంఘం అన్నారు. అన్ని రంగాల విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం పనిచేస్తూనే, ఎన్నో విద్యార్థి నిర్మాణాత్మక కార్యక్రమాలను నిత్యం చేస్తూనే,సామాజిక ఉద్యమాలను కూడా నిర్వహిస్తుంది. ఉంటుందని అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది ఏబీవీపీ యొక్క 43వ తెలంగాణ రాష్ట్ర మహాసభలు సిద్దిపేటలో డిసెంబర్ 23,24,25 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది. ఈ రాష్ట్ర మహాసభలలో తెలంగాణలో నెలకొని ఉన్న విద్యారంగ,రాష్ట్ర,నిరుద్యోగ సమస్యలపై తీర్మానాల ప్రవేశపెట్టి ఉద్యమ కార్యచరణ ప్రకటించడం జరుగుతుందని,ఈ మహాసభలకు విద్యార్థులు, మేధావులు,నిరుద్యోగులు విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో %వాఖీూ% హైద్రాబాద్ కన్వీనర్ గుంజ నవీన్, హైద్రాబాద్ టెక్నికల్ సెల్ కో-కన్వీనర్ వడ్లపల్లి చరణ్, తరుణ్, హేమంత్, కార్తీక్, సింహాద్రి, విశాల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి , ఎస్టీ , బిసి , మైనార్టీ వసతి గృహాలు ( హాస్టల్స్ ) ప్రభుత్వ గురుకుల పాఠశాల లో డైట్ చార్జీలు 40 శాతము , కాస్మొటిక్ చార్జీలు 200 శాతము





**ఇబ్రహీంపట్నం** ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల .రేవంత్ గారి సారథ్యం లో .. ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుటున్నటువంటి ,, ఎస్సి , ఎస్టీ , బిసి , మైనార్టీ వసతి గృహాలు ( హాస్టల్స్ ) ప్రభుత్వ గురుకుల పాఠశాల లో డైట్ చార్జీలు 40 శాతము , కాస్మొటిక్ చార్జీలు 200 శాతము పెంచిన సందర్భంగా ఈరోజు ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ గౌరవ శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి నియోజకవర్గము లోని నల్లకంచె ప్రభుత్వ బాలికల పాట పాటశాల లోని వసతి గృహాన్ని పాఠశాల యజమాన్యము , అధికారులు మరియు స్థానిక నాయకులతో కలసి పెంచిన డైట్ చార్జీల మెమో ను ఆవిష్కరించడం జరిగింది . తదనంతరం ఎమ్మెల్యే గారు వసతి గృహము లో విద్యార్థినిలతో కలసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంటూ .. విద్యార్థినిలతో కలసి సహపంక్తి భోజనము చేయడము జరిగింది ఈయొక్క కార్యక్రమము లో సీనియర్ ఐఏఎస్ అధికారి శశాంక్ గోయల్ గారు , డీసీసీబి చైర్మన్ శ్రీ కోతకుర్మ సత్తయ్య గారు , ఇబ్రహీంపట్నం మునిసిపల్ చైర్మన్ శ్రీ కప్పరి స్రవంతి గారు , గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి గారు , ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి గారు , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్. %వీ=ూ% సునీత ..%వీజుూ% హీర్యానాయక్ .. ప్రిన్సిపాల్ లీలావతి గార్లతో పాటుగా తదితర నాయకులూ , అధికారులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది .



## డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు మేయర్ అమర్ సింగ్

**మేడ్చల్ మల్కాజ్గిరి, డిసెంబర్ 14:** పీర్జాదిగూడ నగరపాలకసంస్థ మేయర్ అమర్ సింగ్ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ ఆహ్వానం మేరకు బండి కన్వెన్షన్ వద్ద జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. మేయర్ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను వారికి కల్పిస్తున్న మౌలిక సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో ఉపాధ్యాయులతో కలిసి పరిశీలించారు.తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ పరిసరాలు,శుభ్రతను పరిశీలించిన అనంతరం,మేయర్ విద్యార్థులతో మాట్లాడారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తిరుమల ఆపదమొక్కులవాడికి రూ. 3.77 కోట్లు ఆదాయం



**తిరుమల:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులు 7 కంపార్టుమెంట్లలో వేచి యున్నారు. టోకెన్లు లేని భక్తులకు 9 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న 63,722 స్వామివారిని దర్శించుకోగా 22,225 తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.77 ఆదాయం వచ్చిందన్నారు. 28న 'డయల్ యువర్ ఈవో'టీటీడీ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం డిసెంబరు 28న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహిస్తున్నట్లు ఈవో శ్యామల రావు తెలిపారు. భక్తులు తమ సందేహాలను, సూచనలను ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చని, భక్తులు 0877-2263261 అనే నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## అద్వానీకి ఐసీయూలో చికిత్స : అపోలో వైద్యులు



**హైదరాబాద్ :** బీజేపీ అగ్రనేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. శుక్రవారం రాత్రి అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి చేర్పించారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు అపోలో ఆసుపత్రి వైద్యులు తెలిపారు. డాక్టర్ వినిత్ సూరి సంరక్షణలో ఆయనకు చికిత్స చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం అద్వానీ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం అద్వానీ వయసు 97 ఏళ్లు. ఆయన గత కొంతకాలంగా వయో సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది జూన్, జులై, ఆగస్టు నెలల్లో పలుమార్లు అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. తొలుత జూన్ 26న అద్వానీ అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. రెండు రోజుల చికిత్స అనంతరం ఆయన డిశ్చార్జ్ అయ్యారు. జులై 3న మరోసారి ఆయన అనారోగ్యం బారిన పడ్డారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులు ఆయన్ని ఎయిమ్స్‌కి తరలించారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయ్యారు. ఆ తర్వాత ఆగస్టు 6వ తేదీన మరోసారి ఆసుపత్రిలో చేరి చికిత్స అనంతరం ఇంటికి చేరారు. ఇప్పుడు మరోసారి అస్వస్థతకు గురయ్యారు.

## దేశంలో మైనార్టీల పట్ల వివక్ష లేదు : కేంద్ర మంత్రి రిజిజు



**న్యూఢిల్లీ:** దేశంలో మైనార్టీల పట్ల ఎటువంటి వివక్ష లేదని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. లోక్‌సభలో రాజ్యాంగంపై జరుగుతున్న చర్చలో మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. ఫ్రాన్స్, స్పెయిన్, ఇండోనేషియా లాంటి దేశాల్లో ఉన్న ముస్లింలతో పోలిస్తే, భారత్‌లో ముస్లింలు బెటర్‌గా ఉన్నట్లు చెప్పారు. అందుకే పొరుగు దేశాల్లో ఉంటున్న ముస్లింలు కూడా ఆశ్రయం కోరుతున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. ఇతర దేశాల్లో మైనార్టీలకు కల్పిస్తున్న ఓటింగ్ హక్కుల గురించి కూడా మంత్రి రిజిజు తెలిపారు. దేశం గురించి మాట్లాడే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత ఇమేజ్‌పై ప్రభావం పడే అవకాశాలు ఉన్నట్లు పేర్కొన్నారు. తమ హక్కులను కాపాడుకునేందుకు మైనార్టీలకు న్యాయరక్షణ కల్పిస్తోందని మంత్రి రిజిజు తెలిపారు. ప్రజాస్వామ్య రంగంలో భారత్‌తో ఏ దేశాన్ని కూడా పోల్చలేమన్నారు. దేశ ఆర్థిక ప్రగతిలో చాలా గ్యాప్‌లు ఉన్నాయని, అందుకే ప్రధాని మోదీ వికసిత్ భారత్ నినాదాన్ని ఇచ్చినట్లు వెల్లడించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని ఏళ్లు గడుస్తున్నా.. భారత్‌ను అభివృద్ధి దేశంగా ఎందుకు మార్చలేకపోయారని అడిగారు.

## ఏ బుక్ చదవాలన్నది అభ్యర్థుల ఇష్టం.. మార్చి నాటికి గ్రూప్-1, 3 ఫలితాలు : బుర్రా వెంకటేశం



**హైదరాబాద్ :** వచ్చే ఏడాది మార్చి నాటికి గ్రూప్-1, 3 పరీక్షల ఫలితాలు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఇక రేపు, ఎల్లుండి నిర్వహించబోయే గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ కేవలం సిలబస్ మాత్రమే ఇస్తుందని, ఏ బుక్ చదవాలన్నది అభ్యర్థుల ఇష్టమని ఆయన చెప్పారు. గ్రూప్-2 ఇప్పటి వరకు నాలుగు సార్లు వాయిదా పడింది. హైకోర్టు, సుప్రీంకోర్టులో గ్రూప్-2 ఎగ్జామ్‌కు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. 5 లక్షల 51 వేల మంది గ్రూప్-2 కోసం దరఖాస్తు చేసుకున్నారు. 75 శాతం ఇప్పటి వరకు హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. అభ్యర్థులు ధైర్యంగా పరీక్షలు రాయండి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూస్తాను అని బుర్రా వెంకటేశం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకం ఉంచి పరీక్షలురాయండి. ఎవరి ఓఎంఆర్ షీట్ వారికే ఉంటుంది. ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ తప్పనిసరి. వేగంగా గ్రూప్-2 పరీక్షల ఫలితాలు ఇస్తాం. పది రోజులుగా అన్ని అంశాలను సమీక్షించుకున్నాం. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని టీజీపీఎస్సీ చైర్మన్ పేర్కొన్నారు.

## చలో ఢిల్లీ మార్చ్‌ను అడ్డుకున్న పోలీసులు.. రైతులపై బాష్పవాయువు ప్రయోగం



**హైదరాబాద్ :** తమ డిమాండ్ల పరిష్కారానికై రైతులు మరోసారి ఉద్యమబాట పట్టారు. ఇవాళ మధ్యాహ్నం 'చలో ఢిల్లీ' మార్చ్‌ను ప్రారంభించారు. కనీస మద్దతు ధర సహా 11 డిమాండ్ల సాధన కోసం 101 మంది రైతులు ఈ మార్చ్‌లో పాల్గొన్నారు. అయితే, రైతులను శంభు సరిహద్దు వద్ద హర్యాణా పోలీసులు అడ్డుకున్నారు. రైతులపై బాష్పవాయువు జల ఫిరంగులను ప్రయోగించారు. దీంతో సరిహద్దు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇక రైతుల ఢిల్లీ చలో మార్చ్‌ను అడ్డుకోవడం ఇది మూడోసారి. డిసెంబర్ 6 నుంచి ఢిల్లీ వైపుకు వెళ్లేందుకు రైతులు ప్రయత్నించగా.. ఇప్పటికే ఆ ప్రయత్నాలను రెండుసార్లు పోలీసులు అడ్డుకున్న విషయం తెలిసిందే. దీంతో పోలీసుల తీరుపై రైతులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక రైతుల ఢిల్లీ మార్చ్ నేపథ్యంలో హర్యాణా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యగా మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి 17వ తేదీ అర్ధరాత్రి వరకూ సేవలు నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది.రైతుల డిమాండ్లివితాము పండించిన పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలని రైతులు ప్రధానంగా కోరుతున్నారు.

## ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు మరోసారి పొడిగింపు.. ఎప్పటి వరకు అంటే..?

**హైదరాబాద్ :** నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం. దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని పరిష్కరించేందుకు ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్నది.ఈ క్రమంలోనే పదేండ్ల క్రితం నాటి ఆధార్ కార్డుల్లోని వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవడానికి కేంద్రం ఇచ్చిన గడువు నేటి ముగిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉడాయ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రకటన చేసింది. ఈసారి ఏకంగా ఆరు నెలలు గడువు పెంచింది. 2025 జూన్ 14 వరకు గడువు పెంచుతున్నట్లు వెల్లడించింది. దీంతో ఉడాయ్ అధికార వెబ్‌సైట్ ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ సాయంతో లాగిన్ అయి వివరాలను ఉచితంగానే అప్‌డేట్ చేసుకోవచ్చు.ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోండిలా.. పోర్టల్‌లో ఆధార్ నంబర్ ద్వారా లాగిన్ కావాలి. ప్రొసీడ్ టు అప్‌డేట్ ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ఆధార్ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసిన అనంతరం డాక్యుమెంట్ అప్‌డేట్ ఆప్షన్‌ను క్లిక్ చేస్తే స్క్రీన్‌పై వివరాలు వస్తాయి. వాటిని పూర్తిగా పరిశీలించి సవరణ ఉంటే చేయాలి. లేదంటే ఉన్న వివరాలతోనే నెక్స్ట్‌పై క్లిక్ చేయాలి. కిందికి స్క్రోలింగ్ చేస్తే వచ్చే ప్రూఫ్ ఆఫ్ ఐడెంటిటీ, ప్రూఫ్ ఆఫ్ అడ్రస్ డాక్యుమెంట్లను ఎంచుకోవాలి. ఆయా




డాక్యుమెంట్లను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ఆ తర్వాత సబ్మిట్ బటన్‌పై క్లిక్ చేస్తే అప్‌డేట్ పూర్తయినట్లు ఫోన్ నెంబర్‌కు పద్నాలుగు అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నెంబర్ వస్తుంది. దీని ద్వారా స్టేటస్ తెలుసుకోవచ్చు. ఇక గడువు ముగిసిన అనంతరం అప్‌డేట్‌తో పాటు ఫొటో, నివాసం, ఇతర మార్పులు, చేర్పులు చేసుకునేందుకు విధిగా రూ.50 చెల్లించాల్సి ఉంటుంది.

## గాజులరామారంలో ఆగని భూ కబ్జాలు

**హైదరాబాద్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలో ప్రభుత్వ భూముల కబ్జాలు ఆగడం లేదు. కొద్ది రోజుల పాటు కబ్జాలకు విరామం ఇచ్చిన అక్రమార్కులు మళ్లీ నిర్మాణాల జాతర కొనసాగిస్తున్నారు. మండల రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో జరుగుతున్నా ఈ ఆక్రమణలను అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అసైన్డ్ భూములను తాము కొనుగోలు చేసినట్లు పత్రాలు సృష్టిస్తున్న అక్రమార్కులు వాటి మాటున ప్రభుత్వ భూములను 80 గజాలు,60 గజాల ప్లాట్ల చొప్పున మలిచి లక్షలాది రూపాయలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. తక్కువ ధరకు ఇండ్ల స్థలాలు లభిస్తుండటంతో పాటు కబ్జాదారులు ఏకంగా ఇండ్ల స్థలాలకు సంబంధించి నోటరీ పత్రాలు ఇస్తుండటంతో పేదలు వీరి మాయలో పడుతున్నట్లు తెలుస్తుంది. చింతల్ చెరువు ఎఫ్‌టీఎల్/బఫర్ జోన్‌లోనూ ఓ వ్యక్తి ఇదే విధంగా అమాయకుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసుకుని నోటరీలు ఇవ్వగా, వాటిని హైడ్రా కూల్చివేసిన విషయం విధితమే.రెక్కలు ముక్కలు చేసుకుని కూడబెట్టిన డబ్బులతో ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసిన సుమారు 70 కుటుంబాలు



రోడ్డున పడ్డాయి. సంపాదించిన డబ్బులు కబ్జాదారులకు ధారపోసినప్పటికీ ఇంటి స్థలం లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇంత జరిగినా భూ కబ్జాదారుల్లో వీసమెత్తు సానుభూతి కనిపించక పోగా మళ్లీ భూ ఆక్రమణలకు పాల్పడుతుండటం అనుమానాలకు తావిస్తోందంటున్నారు స్థానికులు. తాజాగా గాజులరామారంలోని దేవేందర్‌నగర్, కైసర్‌నగర్‌లోని సర్వేనంబర్ 342/1లో క్వారీగుంతను పూడ్చిమరీ స్థలాన్ని చదును చేస్తున్నా, ఆ పక్కనే రాజన్న బస్తీపేరుతో వందలాది ఇండ్లు నిర్మాణం జరుగుతున్నా.. రెవెన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అధికారుల అండదండలు లేకుండానే అక్రమార్కులు ఇంత సాహసానికి దిగుతున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి సర్వే నంబర్ 342/1 ప్రభుత్వ భూమిని 338, 339గా మార్చి విక్రయాలు కొనసాగిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. దొంగ అగ్రిమెంట్‌లను సృష్టించి, వాటిని నోటరీలుగా మలిచి పేదల నుంచి లక్షలాది రూపాయలను దోచుకుంటున్న భూ భకాసురులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. అయినా అసైన్డ్ భూముల్లో నిర్మాణాలు చేపట్టొద్దనే విషయం అటు అధికారులకు గాని, ఇటు కబ్జాదారులకు గాని తెలియని విషయమా..?అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కబ్జాలను నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తాం ఇదే విషయమై కుత్బుల్లాపూర్ తహసీల్దార్ రెహమాన్‌ను వివరణ కోరగా గాజులరామారం, దేవేందర్ నగర్, కైసర్ నగర్‌లో జరుగుతున్న భూ ఆక్రమణలు తన దృష్టికి రాలేద ్నా రు.అన్నింటిని పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

## అధిక బరువును తగ్గించే సూపర్ ఫుడ్స్ ఇవి.. తప్పక తినండి..!



**హైదరాబాద్ :** అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటారు. కానీ బరువు తగ్గలేకపోతుంటారు. బరువు తగ్గడం కోసం డైట్ పాటించడం, యోగా లేదా వ్యాయామం చేయడం వంటివి చేస్తుంటారు. అయితే కొందరు ఎంత చేసినా బరువు తగ్గడం లేదని వాపోతుంటారు. కానీ అలాంటి వారు ఇప్పుడు చెప్పబోయే పలు ఆహారాలను తరచూ తింటుంటే దాంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ ఆహారాలు మీ శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండే కొవ్వు కరుగుతుంది. ఇక అధిక బరువును తగ్గించే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.రాత్రి పూట నీటిలో ఖర్జూరాలను నానబెట్టాలి. గుప్పెడు మోతాదులో తీసుకుని నానబెట్టి మరుసటి రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. ఇలా ఖర్జూరాలను ఉదయమే తింటుంటే శక్తి లభించడమే కాదు మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చయి బరువు తగ్గుతారు. ఉదయం ఖర్జూరాలను తినడం వల్ల బరువు తగ్గవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి శరీరంలో వేడిని పెంచుతాయి కనుక చలికాలం తింటే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు.అధిక బరువును తగ్గించడంలో బాదంపప్పు, వాల్ నట్స్ కూడా ఎంతో మేలు చేస్తాయి. బాదంపప్పు, వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి అనేక రకాలుగా మనకు ఉపయోగపడుతాయి. శరీర మెటబాలిజంను పెంచి అధిక బరువును తగ్గిస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. కనుక బాదం పప్పు లేదా వాల్ నట్స్‌ను గుప్పెడు మోతాదులో తీసుకుని రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.ఈ సీజన్‌లో మనకు చిలగడదుంపలు కూడా అధికంగానే లభిస్తాయి. ఇతర దుంపలకు ఇది పూర్తిగా భిన్నమైందని చెప్పవచ్చు. ఇతర దుంపలు బరువును పెంచుతాయి. కానీ చిలగడదుంపలు బరువును తగ్గిస్తాయి. ఎందుకంటే ఈ దుంపల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువును తగ్గించడంలో సహాయం చేస్తుంది. అలాగే అటుకులతో చేసిన ఆహారం తింటున్నా కూడా బరువు తగ్గవచ్చు. ఇవి తేలిగ్గా జీర్ణమవుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. నిమ్మజాతికి చెందిన పండ్లను తినడం వల్ల కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను ఈ సీజన్‌లో తీసుకుంటే బరువును తగ్గించుకోవడం ఎంత మాత్రం కష్టం కాదు. చాలా సులభంగానే కొవ్వును కరిగించుకోవచ్చు.

## నితీశ్ కుమార్‌ను 'ఇండియా' బ్లాక్ హెడ్‌గా చేసి ఉంటే వీడేవారు కాదు: ఒమర్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా టీవీ చర్చా కార్యక్రమంలో పలు అంశాలపై మాట్లాడారు. ఇండియా బ్లాక్ నాయకత్వం, ఆర్టికల్ 370, పాకిస్థాన్‌తో సంబంధాలతో సహా కీలక రాజకీయ అంశాలను ఆయన ప్రస్తావించారు. బీహార్ సీఎం నితీశ్ కుమార్‌ను 'ఇండియా' బ్లాక్ హెడ్‌గా చేసి ఉంటే కూటమిని ఆయన వీడేవారు కాదని తెలిపారు. 'నితీశ్ కుమార్‌ను ఇండియా బ్లాక్ కన్వీనర్‌గా చేయడానికి మేం ప్రయత్నించాం. అయితే ఆయన చీఫ్‌గా ఉండటంపై కూటమిలోని కొన్ని వర్గాలు సంతోషంగా లేవు. ఆయనను చీఫ్‌గా చేయడంలో మేం విజయం సాధించినట్లయితే, ఇప్పటికీ మాతో



ఉండేవారు' అని అన్నారు.కాగా, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పని తీరు గురించి అడిగిన ప్రశ్నకు సమాధానాన్ని ఒమర్ అబ్దుల్లా దాటవేశారు. పార్టీకి నాయకత్వం వహిస్తున్న తండ్రి ఫరూక్ అబ్దుల్లా నిర్ణయంపై విమర్శలు చేయబోనని చెప్పారు. 'అతడు నా బాస్. ఆయన వ్యాఖ్యను నేను ఖండించలేను' అని అన్నారు. జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.మరోవైపు పాకిస్థాన్‌తో చర్చలకు సంబంధించిన బాధ్యత ఆ దేశానికే ఎక్కువగా ఉందని ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ముంబై దాడులు, జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంపై భారత్ ఆందోళనలను పిలుపునిచ్చారు.

# పోలీసులకు చుక్కలు చూపిస్తున్న మర్డర్ కేస్ వంద మందికిపైగా విచారణ, ఏడాదైనా వీడని మిస్టరీ..!

**హైదరాబాద్ :** వరంగల్ నగరంలో హర్రర్ సినిమా తరహాలో జరిగిన ఓ మర్డర్ కేసు పోలీసులకు చుక్కలు చూపిస్తోంది. ఓ వృద్ధురాలిని దారుణంగా హతమార్చిన దుండగులు, సాక్ష్యాధారాలు దొరక్కకుండా జాగ్రత్త పడగా%ా% కేసును చేధించేందుకు పోలీసులు తలలు పట్టుకోవాల్సి వస్తోంది. ఇప్పటికే వంద మందికిపైగా అనుమానితులను విచారించినా ఫలితం లేకపో వడంతో ఏడాదైనా వృద్ధురాలి మర్డర్ కేసు మిస్టరీగానే మిగిలి పోయింది. ఈ ఘటన జరిగి ఏడాది అవుతున్న నేపథ్యంలో స్థానికుల్లో ఇప్పుడిదే చర్చ నడుస్తోంది.

క్రైమ్ సినిమా తరహాలో హత్యవరంగల్ ట్రై సిటీలోని కాజీపేట రహమత్ నగర్ కు చెందిన కన్నె విజయ(68) వడ్డీ వ్యాపారం నిర్వహిస్తుండేది. ఆమె భర్త భద్రయ్య అంతకు ఆరు సంవత్సరాల కిందటే చనిపోగా, విజయ తన కొడుకు కన్నె వీరఅశోక్ ఇంట్లో ఉంటూ వడ్డీల వ్యాపారం నడిపిస్తుండేది. ఈ క్రమంలో 2023 డిసెంబర్ 14న ఉదయం 10 గంటల ప్రాంతంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయిన విజయ ఆ తరువాత కనిపించకుండా పోయింది. సాయంత్రమైనా ఇల్లు చేరకపోవడంతో ఆమె కొడుకు, ఇతర కుటుంబ సభ్యులు రాత్రి 12.30 గంటల వరకు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో ఇంటికి చేరుకున్నారు.

ఈ క్రమంలో అర్ధ రాత్రి 2 గంటల ప్రాంతంలో వారి ఇంటికి కొద్ది దూరంలోని మరో గల్లీలో కుక్కలు విపరీతంగా మొరగడం మొదలు పెట్టాయి. ఒక్కసారిగా కుక్కల శబ్దం కావడంతో అనుమానం వచ్చిన విజయ కొడుకు వీరఅశోక్, ఇతర కుటుంబ సభ్యులంతా కుక్కల వైపు పరుగులు తీశారు. దీంతో వారికి



తమ ఇంటి వైపు ఉన్న ఓ స్ట్రీట్ లైట్ కింద డెడ్ బాడీ కనిపించింది. విజయ మృతదేహం అర్ధనగ్నంగా ఉండగా, ఆమె జాకెట్ కొద్దిదూరంలో ఉన్న డ్రైనేజీ వద్ద రక్తంతో తడిసి ఉంది. విజయ తల వెనుక భాగంతో పాటు కుడి చేతి మధ్య వేలు కూడా పగిలిపోయి ఉన్నాయి. ఆమె ఒంటిపై ఉండాల్సిన రెండు తులాల బంగారం కనిపించకపోవడంతో బంగారం కోసమే ఆమెను హతమార్చి ఉంటారని అనుమానాలు వ్యక్తమ య్యాయి.ఆధారాలు చిక్కకుండా మర్డర్‌విజయను హతమార్చిన దుండగులు ఎలాంటి ఆధారాలు చిక్కకుండా చాలా జాగ్రత్త పడ్డారు. డిసెంబర్ 14న ఉదయం విజయ ఇంటి ముందు నుంచి బయటకు వెళ్లిపోగా, ఆ దృశ్యాలు ఆ మార్గంలోని ఓ ఇంటి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. కానీ ఆమెను హత్య చేసిన దుండగులు ఎలాంటి సీసీ కెమెరాలు లేని, విజయ ఇంటి వెనకవైపు ఉన్న గల్లీ నుంచి వచ్చి డెడ్ బాడీని పడేసి వెళ్లిపోయారు. దీంతో ఆ కాలనీ వ్యవస్థ గురించి తెలిసిన వ్యక్తులే ఈ దారుణానికి పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. అంతేగాకుండా విజయను హత్య చేసిన దుండగులు ఆమె ఒంటిపై రక్తపు మరకలు లేకుండా తుడిచేశారు. పోలీస్ డాగ్ స్క్వాడ్ కూడా వాసన పసిగట్టకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతోనే మర్డర్ జరిగిన అనంతరం పోలీస్ శునకాలు ఘటనా స్థలాన్ని పరిశీలించినా ఫలితం లేకుండా పోయిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వంద మందిని విచారించినా ఫలితం శూన్యం..!వడ్డీ వ్యాపారం చేసే విజయ హత్యకు గురి కావడంతో ఆమె వద్ద అప్పు తీసుకున్న వారెవరైనా ఈ హత్య చేసి ఉంటారా అనే అనుమాలు వ్యక్తమయ్యాయి. అంతేగాకుండా పాత కక్షలు, కుటుంబ పరిస్థితులపై కూడా పోలీసులు ఆరా తీసి, మొత్తంగా ఈ కేసులో వంద మందికిపైగా విచారణ జరిపారు. అయినా అసలు ఆమెను చంపింది ఎవరు.. ఎందుకు చంపారనే విషయాలపై మాత్రం క్లారిటీ రాలేదు.నగల కోసం చంపిన వ్యక్తులు మృతదేహాన్ని సీసీ కెమెరాలు లేని మార్గంలో తీసుకు రావడానికి వారికి ఎవరైనా సహకరించారా.. ఆధారాలు దొరకకుండా జాగ్రత్త పడ్డారంటే చంపింది ప్రొఫెషనల్సా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సంచలనం కలిగించిన పెద్ద పెద్ద కేసులనే రోజుల వ్యవధిలో పరిష్కరించి ఎవర్ విక్టోరియస్ గా పేరుగాంచిన వరంగల్ పోలీసులు విజయ మర్డర్ కేసును సాల్వ్ చేయకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాజీపేట పోలీసులు విజయ మర్డర్ కేసును నీరుగారుస్తున్నారనే విమర్శలు వినిపిస్తుండగా, ఒక క్రైమ్ సినిమా తరహాలో చూడాలి.

# పోలీసులు బెదిరిస్తున్నారా.. అయితే ఈ నంబర్లకు కాల్ చేయండి!




**హైదరాబాద్ :** సమస్య పరిష్కారం కోసం ఎంతో మంది బాధితులు పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్నారు. కానీ.. అందరికీ న్యాయం లభించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా.. బాధితులనే పోలీసులు బెదిరించిన ఘటనలు లేకపోలేదు. దీంతో సమస్య పరిష్కారం కాక.. ఫిర్యాదు చేసే దారిలేక చాలామంది బాధలు పడుతున్నారు. అలాంటి వారి కోసం పోలీస్ ఉన్నతాధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఇటీవలి కాలంలో పోలీస్ స్టేషన్లలో అధికారులు ఫిర్యాదు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో.. పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం, కేసుల నమోదులో పారదర్శకత పెంపొం దించేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. నేరుగా ఫిర్యాదు చేసేందుకు డీపీవో, సీపీ కార్యాలయాల్లో ప్రత్యేకంగా కంప్లైంట్ సెల్ ఏర్పాటుచేశారు. దీంట్లో 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా సెల్ ఫోన్ నంబర్లు ఏర్పాటు చేశారు.కొన్ని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తిస్తూ ఫిర్యాదులను స్వీకరిస్తూ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. కానీ కొందరు పోలీస్ అధికారులు మాత్రం కంప్లైంట్ తీసుకోకుండా బెదిరింపు ధోరణితో వ్యవహ రిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో పైస్థాయి అధికారికి ఫిర్యాదు చేసేలా చర్యలు తీసుకున్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఎదుట పైస్థాయి అధికారుల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల విభాగం నంబర్లను ప్రదర్శిస్తున్నారు. తాజాగా నిజామాబాద్ జిల్లాలో దీన్ని అమలు చేస్తున్నారు.ఫిర్యాదుల విభాగానికి వచ్చిన కంప్లైంట్‌లను పరిశీలించి చర్యలు చేపట్టేందుకు ప్రత్యేకంగా ఓ అధికారికి బాధ్యతలు అప్పగించారు. ఏదైనా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఫిర్యాదు అందితే.. బాధితుడి వివరాలు గోప్యంగా ఉంచుతూ కంప్లైంట్ తీసుకునేలా చర్యలు చేపడుతున్నారు. సర్కిల్‌లో ఫిర్యాదు చేసేలా అవగాహన కల్పిస్తున్నారు. అక్కడా కుదరకపోతే డివిజన్ స్థాయి అధికారికి సమస్యను విన్నవించుకునేందుకు ఉన్న అవకాశాన్ని తెలియజేస్తున్నారు.ఈ మూడు స్థాయిల్లోనూ కుదరకపోతే.. జీరో ఎఫ్ఐఆర్ కింద సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదులో పారదర్శకత పెంపొందించేందుకు కంప్లైంట్‌సెల్‌ను ఏర్పాటు చేశామని.. పోలీస్ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇప్పటికే బాధితులు ఈ సెల్‌కు సమాచారం అందిస్తున్నారు. వాట్సప్ ద్వారా సమస్యలకు సంబంధించిన వీడియోలు, చిత్రాలను పంపే వీలు కూడా ఉంది.ప్రస్తుతం ఈ విధానం రాష్ట్ర వ్యాప్తంగా అమల్లో లేదు. అన్ని పోలీస్ స్టేషన్లలో ఇలాంటి నంబర్లు ప్రదర్శిస్తే.. న్యాయం జరగని బాధితులు ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇది మంచి ఫలితాలను ఇస్తోంది. ఇలాంటి విధానాన్నే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలనే డిమాండ్ ఉంది. అప్పుడే బాధితులను వినిపిస్తున్నాయి.

# ఫార్ములా ఈరేస్ కేసు ఏంటి..? కేటీఆర్ పై విచారణ అందుకేనా..?

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాడుతుండగాఅదే స్థాయిలో అధికార పార్టీ వైపు నుంచి రీసౌండ్ వస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరుపుతామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ సర్కార్.. ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ఇప్పటికే చాలా విషయాలపై ఏసీబీ విచారణ జరుగుతోంది. ఇందులో ఒకటిగా హైదరాబాద్ ఫార్ములా ఈరేసు కూడా ఒకటిగా ఉంది.ఈ కేసు విచారణ ఏసీబీ చేతుల్లోకి వెళ్లింది. అయితే ఈ కేసులో అప్పటి మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ ను విచారించాలని దర్యాప్తు సంస్థ యోచిస్తోంది. ఈక్రమంలోనే కేటీఆర్ విచారణకు కోసం ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. అనుమతి కోసం కొద్దిరోజులుగా వేచిస్తుండగాతాజాగా రాజ్ భవన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఏసీబీ విచారణ స్పీడప్ అయ్యే అవకాశం ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.నోటీసులా..? అరెస్టాఈ కేసులో ప్రధానంగా కేటీఆర్ పేరు తెరపైకి వస్తోంది. ప్రభుత్వంలోని పెద్దలు కూడా ఆయన్నే టార్గెట్ చేస్తూ పలు ప్రశ్నాస్త్రాలను సంధిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రూ. 50 కోట్లపైకు పైగా నిధుల చెల్లింపులు జరిగాయని ప్రధానంగా ఆరోపిస్తున్నారు. ప్రభుత్వంలోని కీలక మంత్రులు కూడా కొద్దిరోజులుగా ఇదే అంశంపై కీలక వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు.కొద్దిరోజులు కిందటే సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ ను కలిశారు. పలు అంశాలపై చర్చించగా ఫార్ములా ఈ రేస్ కేసు విచారణ అంశం కూడా చర్చకు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. కేటీఆర్ ను విచారించేందుకు గవర్నర్ అనుమతి కోరినట్లు తెలిసింది. అయితే దీనిపై న్యాయసలహా తీసుకున్న రాజ్ భవన్ కార్యాలయం.. తాజాగా విచారణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.రాజ్ భవన్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన



నేపథ్యంలో%ా% ఫార్ములా ఈ రేస్ వ్యవహారం మళ్లీ హాట్ టాపిక్ గా మారింది. అయితే ఈ కేసులో కేటీఆర్ ను విచారించే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. దర్యాప్తు సంస్థ ముందుగా నోటీసులు ఇస్తుందా..? లేక అదుపులోకి తీసుకుంటుందా అనేది ఉత్కంఠను రేపుతోంది.

ఫార్ములా ఈరేసింగ్ కేసు ఏంటి..?గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేసింగ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ మేరకు విదేశీ సంస్థతో ఒప్పందం చేసుకుంది. 2023లో తొలిసారిగా ట్యాంక్ బండ్ పై భారీ ఏర్పాట్లు చేసి ఈవెంట్ నిర్వహించారు. 2023 ఫిబ్రవరి 11న నిర్వహించిన మొదటి ఫార్ములా–ఈ కార్ల పోటీకి మంచి స్పందన క్షూడా వచ్చింది. ఇది సక్సెస్ కావటంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి(సెషన్–10) నిర్వహించేందుకు ఫార్ములా–ఈ ఆపరేషన్(ఎఫ్ఈవో)తో పురపాలక పట్టణాభివృద్ధి సంస్థ (ఎంఏయూడీ) 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది. రెండోసారి ఈవెంట్ జరగాల్సి ఉండగా.. అప్పటికే రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో ఈ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఎఫ్ఈవోకు చెల్లించిన రూ. 55 కోట్లపై విచారణకు ఆదేశించింది. ఆర్థిక శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే ఈ డబ్బులను చెల్లించాలని గుర్తుంచింది. విదేశీసంస్థకు నిధుల బదిలీ ప్రక్రియలో కూడా ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా వ్యవహారించినట్లు ప్రాథమికంగా గుర్తించటంతో ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశించింది. ఈ మేరకు ఈ కేసును ఏసీబీకి చేతికి అప్పగించింది.ఈ కేసు వ్యవహారంపై కేటీఆర్ పలుమార్లు స్పందించారు. ఈ–రేస్‌కు కోసం ప్రభుత్వం తరపున చేసిన ఖర్చు కేవలం రూ. 40 కోట్లు మాత్రమే అని కానీ హైదరాబాద్‌కు వచ్చిన ప్రయోజనం రూ. 700 కోట్లు అని క్లారిటీ ఇచ్చారు. ఇదే విషయాన్ని నీల్సన్ అనే సంస్థ కూడా చెప్పిందని గుర్తు చేశారు. ఫార్ములా ఈ–రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా దాదాపు రూ. 2,500 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు.ఈ–రేస్‌ను ప్రభుత్వం తరపున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశామని కూడా చెప్పుకొచ్చారు. ఇందులో అరవింద్ కుమార్ తప్పు ఏం లేదని నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటానని కూడా స్పష్టం చేశారు. పురపాలక శాఖలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పురపాలక శాఖలో ఇంటర్నల్‌గా డబ్బు అడ్జస్ట్‌మెంట్ చేసుకోవచ్చని దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారకు. హెచ్ఎండీఏ స్వతంత్ర బోర్డు అన్న కేటీఆర్‌ఈ–రేస్ కారణంగా 49 దేశాల్లో హైదరాబాద్ పేరు తెలిసేలా చేశామన్నారు. ఈ కేసులో ఎలాంటి విచారణకైనా సిద్ధమేనంటూ కామెంట్స్ కూడా చేశారు.

## జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు
# అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు



**తిరుమల :** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10 నుంచి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ పలు నిర్ణయాలు తీసుకుంది.

దర్శన టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తామని స్పష్టం చేసింది. టోకెన్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తామని, దర్శనం అవకాశం ఉండదని వెల్లడించింది. ఈ పది రోజుల పాటు చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ శాఖ, ఎన్ఆర్ఐ మొదలైన విశేష దర్శనాలు రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నామన్నారు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. గోవిందమాల ధరించిన భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని తెలిపారు.భక్తులకు కేటాయించిన టైంస్లాట్ ప్రకారమే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని , మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ చైర్మన్ లను వైకుంఠ ఏకాదశి రోజున దర్శనాలకు అనుమతించబోమని స్పష్టం చేశారు. 3వేల మంది యువ శ్రీవారి సేవకులను, అవసరమైన మేరకు యువ స్కౌట్స్, గైడ్స్ ను నియమించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోనున్నట్లు అధికారులు వివరించారు.

# కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి: అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒక దేశం, ఒకే ఎన్నిక' బిల్లు ప్రతిపాదనపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఇంత హడావిడి చేస్తున్న ప్రధాని మోదీ కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శనివారం పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ హాజరై ఈ చర్చలో పాల్గొని ప్రసంగించారు.కాగా, అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై మండిపడ్డారు. 'ఈ నివేదికలో 2,000 పేజీలు ఉంటాయని నేను అనుకుంటున్నా. నివేదిక ఏమిటో కూడా మాకు తెలియదు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' తీసుకురావడానికి వారు ఇంత హడావిడి చేస్తున్నారు. ప్రధాని మోడీ ఇవాళ (పార్లమెంట్‌కు) వస్తున్నారు. ప్రభుత్వాన్ని ఆయన రద్దు చేయాలి. రాజ్యాంగంపై చర్చ జరుగుతున్నప్పుడు ఇదే మంచి సమయం. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి' అని మీడియాతో అన్నారు.

## దేశంలో ఈ నాలుగు రాష్ట్రాల్లోనూ అత్యధిక రోడ్డు ప్రమాదాలు..!
# వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ..!

**హైదరాబాద్ :** రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే దేశంలోని నాలుగు రాష్ట్రాల వివరాలను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గడ్కరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఏటా 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వీరిలో 60 శాతం మంది 18–34 ఏళ్ల మధ్య వయస్కులేనని తెలిపారు. 2024 చివరి నాటికి ప్రమాదాలు, మరణాలు 50 శాతం తగ్గుతాయని తాను చెప్పానన్నారు. ప్రమాదాల సంఖ్య తగ్గింపు విషయాన్ని పక్కనపెడితే.. పెరిగిందన్న విషయం ఒప్పుకోవడంలో తనకు ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రభుత్వం తరపున ఎంత చేసినా ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టానికి



భయపడడం లేదన్నారు. అత్యధిక రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ ముందున్నది. ఉత్తరప్రదేశ్‌లో 23,652, తమిళనాడులో 18,347, మహారాష్ట్రలో 15,366, మధ్యప్రదేశ్‌లో 13,798 ప్రమాదాలు జరిగాయన్నారు.దేశ రాజధాని ఢిల్లీలో 1,457 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని.. ఆ తర్వాత బెంగళూరులో 915 మంది, జైపూర్‌లో 850 మృతి చెందారన్నారు. ప్రమాదాల్లో ఇంత మంది చనిపోతున్నాయని చట్టానికి ఎవరూ పడడం లేదంటూ ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. కొందరు హెల్మెట్ ధరించడం లేదని.. కొందరు ట్రాఫిక్‌లో సిగ్నల్స్‌ని ఉల్లంఘిస్తున్నారని లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమసయంలో వివరించారు. భారతదేశంలో బస్సు బాడీలను తయారు చేయడంలో అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బస్సుల్లో కిటికీలకు దగ్గరలో సుత్తి ఉండాలని.. ప్రమాదం జరిగిన సమయంలో సులువుగా బయటపడవచ్చన్నారు. అంతర్జాతీయ సదస్సులకు హాజరయ్యేందుకు వెళ్లినప్పుడల్లా భారత్‌లో రోడ్డు భద్రతా వ్యవస్థ గురించి మాట్లాడేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని.. తలెత్తుకునే పరిస్థితి లేదని.. ముఖాన్ని దాచుకునే ప్రయత్నం చేస్తున్నానన్నారు. కొద్దిరోజుల కిందట కుటుంబం సైతం ప్రమాదం బారినపడ్డామని.. దేవుడి దయతో బతికి బయటపడ్డామన్నారు.

# ఆర్జీ కర్ మాజీ ప్రిన్సిపాల్‌కు బెయిల్‌పై.. కోల్‌కతాలో నిరసనలు



**హైదరాబాద్ :** లేడీ డాక్టర్ హత్యాచారం కేసులో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌కు బెయిల్‌పై కోల్‌కతాలో నిరసనలు వెల్లువెత్తాయి.బాధిత ట్రైనీ డాక్టర్ తల్లిదండ్రులు, పలు వైద్య సంఘాలు, రాజకీయ పార్టీలు శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 'సీబీఐ ఏం ప్లాన్ చేస్తుందో మాకు తెలియదు. అయినప్పటికీ మేం ఆశ కోల్పోవడం లేదు. న్యాయం కోసం చివరి వరకు పోరాడుతాం. న్యాయ పోరాటం, వీధుల్లో పోరాటం కొనసాగుతాయి' అని బాధితురాలి తండ్రి అన్నారు.కాగా, పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ (డబ్ల్యూబీజేడీఎఫ్) శనివారం మధ్యాహ్నం కరుణామోయి నుంచి సాల్ట్ లేక్‌లోని సీబీఐ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించింది. సందీప్ ఘోష్‌కు బెయిల్ మంజూరు చేయడంపై జూనియర్ డాక్టర్లు మండిపడ్డారు. 'ఇవాళ ఘోష్ వంటి వ్యక్తులకు బెయిల్ మంజూరు చేశారు. రేపు ప్రసిద్ధ వైద్య కాలేజీలో తిరిగి నియమిస్తారు. మాకు న్యాయం జరిగే వరకు రోడ్లపైనే ఉంటాం. సీబీఐపై మాకు నమ్మకం ఉంది, కానీ ఆ సంస్థ ఏం చేస్తోంది?' అని ఆందోళన వ్యక్తం చేశారు.మరోవైపు కాంగ్రెస్, వామపక్ష అనుబంధ విద్యార్థి సంఘాలు కూడా పలు చోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. సందీప్ ఘోష్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 రోజుల వ్యవధిలో చార్జిషీట్ దాఖలు చేయడంలో సీబీఐ విఫలమైందని ఆరోపించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## యూపీఐ చెల్లింపుల్లో మైలురాయి.. 11 నెలల్లో రూ.223 లక్షల కోట్ల పేమెంట్స్..!



**హైదరాబాద్ :** యూపీఐ లావాదేవీల్లో కీలక మైలురాయి రికార్డైంది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబర్ నెలాఖరు వరకూ 15,547 కోట్ల లావాదేవీలు జరిగితే రూ.223 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శనివారం 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా పోస్ట్ చేసింది. 'భారత్ ఆర్థిక వ్యవస్థ చడిజిటల్ పేమెంట్ విప్లవం దిశగా ప్రయాణిస్తోంది. 2024 జనవరి– నవంబర్ మధ్య 15,547 కోట్ల లావాదేవీల్లో రూ.223 లక్షల కోట్ల చెల్లింపులు జరి గాయి. ఇది భారత్ ఆర్థిక పరివర్తనపై ప్రభావం చూపుతుంది' అని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా కూడా యూపీఐ పేమెంట్స్‌కు ప్రాముఖ్యత పెరుగుతున్నదని పేర్కొంటూ 2024 అనే హ్యాష్ ట్యాగ్ జత చేసింది.ప్రస్తుతం ఏడు దేశాల్లో యూపీఐ లావాదేవీలు జరుగుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్ దేశాల్లోనూ యూపీఐ చెల్లింపులు జరుగుతున్నాయి. ఇది భారత్‌లో పెరిగిపోతున్న డిజిటల్ పేమెంట్స్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. మొబైల్ ఫోన్ల ద్వారా వ్యక్తులు, వ్యాపారుల మధ్య రియల్ టైం లావాదేవీల దిశగా డిజిటల్ చెల్లింపుల పరివర్తన సాగుతోంది. 2015లో ఆర్బీఐ మద్దతుతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) ప్రారంభించారు. యూఐడీఏఐ చైర్మన్, ఇన్ఫోసిస్ కో–ఫౌండర్ నందన్ నిలేకని సారధ్యంలోని కమిటీ.. దేశంలో సమర్ధవంతమైన డిజిటల్ చెల్లింపుల ఫ్రేమ్ వర్క్ స్థాపించాలని ప్రతిపాదించింది. తదనుగుణంగా యూపీఐ ఏర్పాటు జరిగింది.

## నేను ఎలాంటి రాజీనామా చేయలేదు.. క్లారిటీ ఇచ్చిన మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్



**హైదరాబాద్ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే రాజీనామా చేశారంటూ వచ్చిన వార్తలను ఆయన కొట్టివేశారు. తాను ఎలాంటి రాజీనామా చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తన పదవీకాలం మూడేళ్లు మాత్రమేనని, కానీ తాను నాలుగేళ్లుగా అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నానని ఆయన చెప్పారు.అయినా తాను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేయడం, చేయకపోవడం అనేది తమ పార్టీ అంతర్గత వ్యవహారమని పటోలే వ్యాఖ్యానించారు. అయితే ప్రతి ఒక్కరికీ పార్టీ కోసం పనిచేసే అవకాశం దక్కాలని ఆయన అభిప్రాయపడ్డారు. మా పార్టీ గెలిచిన క్రెడిట్ తాను ఎన్నడూ తన ఖాతాలో వేసుకోలేదని, అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా ప్రతి ఒక్కరూ బాధ్యులేనని ఆయన అన్నారు.కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి విజయం సాధిస్తుందని అంతా భావించారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ మళ్లీ బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమికే మరాఠీ ప్రజలు పట్టంకట్టారు. దాంతో దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలో సంకీర్ణ సర్కారును ఏర్పాటు చేశారు. ఏక్‌నాథ్ షిండే శివసేన పార్ట అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఎన్సీపీ పార్టీ చీఫ్ అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

## రాత్రి పూట డిన్నర్ చేశాక వాకింగ్ చేస్తే.. ఎన్నో అద్భుతమైన ఫలితాలు..!

**హైదరాబాద్ :** మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న సంగతి తెలిసిందే. అయితే వ్యాయామం అంటే మరీ కష్టపడి జిమ్‌లలో కసరత్తులు చేయాల్సిన పనిలేదు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు సాధారణ వాకింగ్ చేసినా చాలు. ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం వాకింగ్ చేయడం వల్ల రోజంతా మెటబాలిజం ఎక్కువగా ఉంటుంది. ఇది క్యాలరీలను కరిగిస్తూనే ఉంటుంది. కనుకనే ఉదయం వ్యాయామం చేయాలని వైద్యులు చెబుతుంటారు. అయితే కేవలం ఉదయం మాత్రమే కాదు.. రాత్రి పూట భోజనం అనంతరం కూడా వాకింగ్ చేయాలి. దీంతో మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. రాత్రి పూట డిన్నర్ చేసిన అనంతరం వాకింగ్ చేయడం ఎన్నో మంచి ఫలితాలను ఇస్తుందని వారు అంటున్నారు.అధిక బరువు, షుగర్ లెవల్స్..రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కనీసం 10 నిమిషాల పాటు తేలికపాటి నడక కొనసాగించాలి. రాత్రి పూట మన మెటబాలిజం తగ్గుతుంది. కానీ వాకింగ్ చేస్తే మెటబాలిజంను పెంచుకోవచ్చు. దీంతో రాత్రి మనం నిద్రించినా కూడా మన శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తూనే ఉంటుంది. ఫలితంగా మనం నిద్రలో ఉన్నా కూడా మన శరీరంలోని కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట డిన్నర్ తరువాత వాకింగ్ చేస్తే ఎన్నో మంచి ఫలితాలను పొందవచ్చు. ఇక రాత్రి పూట భోజనం అనంతరం వాకింగ్ చేయడం వల్ల షుగర్ లెవల్స్‌న అదుపులో ఉంచుకోవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాత్రి డిన్నర్ తరువాత వాకింగ్ చేసేవారి ఫాస్టింగ్ షుగర్ లెవల్స్ చాలా వరకు తగ్గాయని తేల్చారు. కనుక దయాబెటిస్ ఉన్నవారు ఫాస్టింగ్ షుగర్ లెవల్స్‌ను తగ్గించుకునేందుకు గాను రాత్రి పూట డిన్నర్ చేసిన అనంతరం వాకింగ్ చేయాలి. దయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేసే విషయం.కొలెస్ట్రాల్ లెవల్స్..కొలెస్ట్రాల్ లెవల్స్ అధికంగా ఉన్నవారు రోజూ కచ్చితమైన డైట్‌ను పాటిస్తూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అప్పుడే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అయితే రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కాసేపు వాకింగ్ చేయడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు రోజూ రాత్రి వాకింగ్ చేస్తే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే రోజూ రాత్రి వాకింగ్ చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి ఉండదు. భోజనం చేసిన వెంటనే గ్యాస్ వస్తుందని, కడుపు ఉబ్బరంగా ఉంటుందని భావించే వారు రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కాసేపు వాకింగ్ చేస్తే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. రాత్రి పూట డిన్నర్ అనంతరం వాకింగ్ చేయడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.గుండె ఆరోగ్యానికి..సాధారణంగా భోజనం చేసిన వెంటనే శరీరంలో రక్త సరఫరా మొత్తం జీర్ణాశయం వైప చేరుతుంది. కానీ రాత్రి తిన్న అనంతరం వాకింగ్ చేస్తే రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది.



## అన్నదాతకు తీపి కబురు.. వచ్చే నెల నుంచి తాకట్టు లేకుండా రూ.2లక్షల లోన్ మంజూరు..!



**హైదరాబాద్ :** అన్నదాతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) శుభవార్త చెప్పింది. ఎటువంటి ఆస్తుల తాకట్టు లేకుండా తీసుకునే రుణ పరిమితిని రూ.2 లక్షలకు పెంచేసింది. 2025 జనవరి ఒకటో తేదీ నుంచి తాకట్టు లేకుండా రూ.2 లక్షల వరకూ పంట రుణం తీసుకో వచ్చు. చిన్న, సన్నకారు రైతులకు పంటల సాగు వ్యయం భారం కాకుండా ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, ఖర్చులు పెరగడంతో రైతులకు రుణ పరపతి సౌకర్యం మెరుగు పర్చాల్సిన అవసరం ఉందని కేంద్ర వ్యవసాయ శాఖ తెలిపింది. తాజా నిర్ణయం వల్ల 86 శాతం మంది రైతులకు లబ్ధి చేకూ రుతుందని పేర్కొంది.తాజా నిర్ణయం మేరకు ఆదేశించింది.

## గ్రూప్-2 పరీక్షలకు పటిష్ఠ ఏర్పాట్లు, ఈసారి వేగవంతంగా ఫలితాలు- టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం

**హైదరాబాద్ :** తెలంగాణ గ్రూప్–2 పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. నాంపల్లి టీజీపీఎస్సీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రకటించారు. గత 10 రోజులుగా పరీక్షల నిర్వహణ ప్రతి అంశాన్ని సమీక్షిస్తున్నా మన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతా యన్నారు. అభ్యర్థులు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకముంచి పరీక్షలు రాయాలని కోరారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని సూచించారు. 2022లో నోటిఫికేషన్ విడుదల, సుప్రీంకోర్టు, హైకోర్టు కేసుల్లో గెలిచి పూర్తి స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నామని బుర్రా వెంకటేశం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పరీక్షలు రాయాలని సూచించారు. ఈసారి వేగంగా ఫలితాలురాష్ట్ర వ్యాప్తంగా 5.51 లక్షల మందికి పైగా అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలు రాయనున్నారని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ప్రశ్నా పత్రాలకు సంబంధించి 58 స్టోరేజ్



పాయింట్లు పెట్టామన్నారు. 2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ అమలుకు చాలా సమయం పట్టిందని, కానీ ఈసారి చాలా వేగంగా ఫలితాలు ఇస్తామని బుర్రా వెంకటేశం తెలిపారు."గ్రూప్–2 పరీక్షలను పూర్తిస్థాయి సన్నద్ధతతో పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తుంది. అభ్యర్థులు తమ మెరిట్ ను నమ్ముకుని పరీక్షలు రాయండి. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశాము. ఇవాళ్టి నుంచే సీసీ కెమెరాలు వర్కింగ్ లో ఉన్నాయి. పరీక్ష పేపర్ ఓపెన్ దగ్గర నుంచి ప్రతి విషయాన్ని మోనిటర్ చేస్తాము. పరీక్ష పేపర్ లో ఏముందనేది అభ్యర్థికి తప్ప ఇంకెవ్వరికీ తెలియదు"–బుర్రా వెంకటేశం783 పోస్టులకు 5.51 లక్షల మంది దరఖాస్తులు"65 వేల మంది సిబ్బంది పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థుల పరీక్షలు రాసేందుకు ఉంటారు. పోలీసులు, ఇతర సిబ్బందితో కలిసి మొత్తం 75 వేల మంది సిబ్బంది గ్రూప్–2 విధుల్లో ఉంటారు. 783 పోస్టులకు 5,51,847 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకూ 70–80 శాతం హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకున్నారు. 4 లక్షలకు పైగా అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని భావిస్తున్నాం. ఎవరి ఓఎమ్ఆర్ షీట్ లో వాళ్లే పరీక్ష రాయాలి. బయోమెట్రిక్ వేయకుండా పరీక్ష రాసేందుకు వీలుండదు.యూపీఎస్సీ తరహాలో పరీక్షలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఈ నెల 18, 19 తేదీల్లో పబ్లిక్ కమిషన్ సభ్యులు ఢిల్లీకి వెళ్తున్నాము. ఈ రెండు రోజులు యూపీఎస్సీ, చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషన్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ...సభ్యులతో చర్చించి కాంపిటేటివ్ పరీక్షల నిర్వహణపై సమగ్ర నివేదిక రూపొందిస్తాం. జనవరి నెలాఖరుకు ప్రభుత్వానికి యాక్షన్ ప్లాన్ ఇస్తాం"– టీజీపీఎస్సీ ఛైర్మన్, బుర్రా వెంకటేశం

## పులి దాడిలో మహిళకు తీవ్ర గాయాలు.. మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి

**హైదరాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం దేద్రా గ్రామంలో శనివారం తెల్లవారుజామున చిరుతపులి దాడిలో ఒక మహిళ గాయపడింది. అడవి సమీపంలో ఉన్న పశువుల కొట్టం దగ్గరికి మహిళ వ్యక్తిగత అవసరాల కోసం వెళ్లింది. ఈ సమయంలో ఒక్కసారిగా చిరుతపులి దాడి చేసింది.బాధితురాలిని భీమా బాయిగా గుర్తించారు. పులి దాడి చేసిన సమయంలో భీమాబాయి కేకలు వేసింది. వెంటనే స్థానికులు ఆమెను రక్షించారు. అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఆమెను ఆదిలాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (రిమ్స్) కు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. అటవీ శాఖ ఆమె చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించింది. ఆమె ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూనే ఉంది.పశువులను వేటాడేందుకు చిరుతపులి గ్రామంలోకి ప్రవేశించిందని, కానీ భీమాబాయిని చూసి దాడి చేసిందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలోని అడవుల్లో దాదాపు 13



చిరుతపులులు ఉన్నాయి. ఇవి తరచుగా పశువులను వేటాడుతున్నాయని అంటున్నారు.ఇటీవల ఈ ప్రాంతంలో పులుల దాడులు దడ పుట్టిస్తున్నాయి. నవంబర్ 29న, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పత్తి కోస్తుండగా 21 ఏళ్ల మోర్లే లక్ష్మి అనే మహిళ పులి దాడిలో మరణించింది. మరుసటి రోజు సమీపంలోని గ్రామంలో రౌతు సురేష్ అనే రైతుపై కూడా అదే పులి దాడి చేసింది.కొండా సురేఖ దిగ్భ్రాంతి..భీమా బాయిపై చిరుతపులి దాడి ఘటన పట్ల మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (పిసిసిఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్‌తో మాట్లాడారు. సంఘటన గురించి వివరాలు అడిగి తెలుస ుకున్నారు.మహారాష్ట్ర నుండి ఆదిలాబాద్‌లోకి చిరుతపులి ప్రవే శించి.. పశువుల కోసం తిరుగుతుందని అటవీ శాఖ అధి కారులు మంత్రికి వివరించారు. పశువుల మంద వద్దకు వస్తున్నప్పుడు ఆ మహిళ కదలికలపై భయపడి చిరుత దాడి చేసినట్లు వివరించారు. గాయపడిన మహిళకు రిమ్స్‌లో తక్షణ వైద్య సహాయం అందించామని చెప్పారు.ఆమె పరిస్థితి మెరుగు పడుతోందని.. పూర్తిగా కోలుకున్న తర్వాత ఆమెను డిశ్చార్జ్ చేస్తా మని చెప్పారు. బాధితురాలికి ఇప్పటికే ఆర్థిక సహాయం అందించి నట్లు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ మంత్రికి వివరించారు.

## గురుకుల విద్యార్థులకు గుడ్ న్యూస్, ఇకపై లంచ్ లో మటన్ కూడా



**హైదరాబాద్ :** గురుకుల పాఠశాలల్లో ఇటీవల వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు కలకలం రేపాయి. ఓ విద్యార్థిని సైతం మృతి చెందడం, విషయం హైకోర్టు వరకూ వెళ్లడంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది. తనిఖీల పేరిట గురుకులాల బాటపట్టింది. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు.హాస్టళ్లలో ఇకపై మటన్ కూడాఇకపై హాస్టల్ విద్యార్థులకు రుచికరమైన, పోషకాహారం అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రస్తుతం అందిస్తున్న డైట్‌లో పలు మార్పులు చేస్తూ పౌష్టికాహార మెనూ సిద్ధం చేసింది. ప్రభుత్వ హాస్టళ్లలో ప్రతి ఆదివారం చికెన్ పెడుతున్నారు. అయితే ఇకపై విద్యార్థులకు మటన్ కూడా పెట్టబోతున్నారు. లంచ్ లో నెలలో రెండు సార్లు మటన్, నాలుగు సార్లు చికెన్ పెట్టనున్నారు. నాన్ వెజ్ ఆహారం పెట్టినప్పుడు సాంబార్, పెరుగు కూడా పెడతారు. నాన్ వెజ్ తినని విద్యార్థులకు ఆ రోజుల్లో మీల్ మేకర్ వంటకం పెడతారు. నాన్ వెజ్ లేని మిగతా రోజుల్లో మధ్యాహ్న భోజనంలో గుడ్డు అందిస్తారు.సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పిల్లల చదువుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చును భవిష్యత్తు తరాలను నిర్మించడానికి పెడుతున్న పెట్టుబడిగా మాత్రమే చూడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చిలుకూరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం కామన్ డైట్‌ను ప్రారంభించారు. పలువురు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధికారులతో కలిసి భోజనం చేశారు.అంతకముందు జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...సాంఘిక సంక్షేమ పాఠశాలల ప్రమాణాలను పెంచాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు పెంచడానికి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రైవేటు విద్యా సంస్థలతో పోల్చితే ప్రభుత్వ స్కూళ్లల్లో క్వాలిఫైడ్ టీచర్లు, మంచి వసతులు, మంచి జీతాలు ఉన్నా, ఎందుకు ప్రమాణాలు పెంచలేకపోతున్నామో ఆత్మవిమర్శ చేసుకోవలసిన అవసరం ఉందన్నారు.వాళ్లే రాష్ట్ర సంపద"రాష్ట్రంలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 23 లక్షల మంది చదువుతుంటే, 11 వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో టాలెంట్ ఎక్కువగా ఉంటుందని, ప్రభుత్వ స్కూళ్లలో తక్కువగా ఉంటదన్న అపోహను తొలగించాల్సిన అవసరం ఉంది. ఈ స్కూళ్లల్లో చదువుతున్న వారు అనాథలు కాదు. వాళ్లు రాష్ట్ర సంపద అన్న విషయం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. 8 ఏళ్ల నుంచి డైట్ ఛార్జీలను పెంచలేదు. 16 ఏండ్లుగా కాస్మొటిక్ ఛార్జీలను పెంచలేదు. ప్రజా ప్రభుత్వం అన్నీ పరిశీలించి 40 శాతం మేరకు డైట్ ఛార్జీలను 212 శాతం కాస్మొటిక్ ఛార్జీలను పెంచాం"– సీఎం రేవంత్ రెడ్డిప్రతి నెలా డైట్ ఛార్జీలు విడుదలగతంలో ఆరు నెలలకో సంవత్సరానికో ఒకసారి డైట్ ఛార్జీలు విడుదల ఆరోపించారు.

## ఒక సంవత్సరంలో బ్యాంక్ సేవింగ్స్ ఖాతాలో ఎంత మొత్తంలో డిపాజిట్ చేయొచ్చు?

**హైదరాబాద్ :** ఆదాయ పన్ను అధికారుల దర్యాప్తు నుండి తప్పించుకోవడానికి మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో మీ బ్యాంక్ పొదుపు ఖాతాలో ఎంత నగదును డిపాజిట్ చేయవచ్చు?.. అలాగే, ఒక ఆర్థిక సంవత్సరంలో ఎంత మొత్తాన్ని ఉపసంహ రించుకోవచ్చో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఆదాయపు పన్ను నిబంధనల ప్రకారం, ఒక ఆర్థిక సంవత్సరంలో పొదుపు ఖాతాలో మొత్తం నగదు డిపాజిట్లు లేదా ఉపసంహరణలు రూ .10 లక్షలకు మించకూడదని పర్సనల్ ఫైనాన్స్ నిపుణులు అంటున్నారు. అలాగే, ఒక రోజులో ఒక వ్యక్తి నుంచి గరిష్టంగా రూ. 2 లక్షలకు మించి నగదును సేవింగ్స్ ఖాతాలోకి పొందడం సాధ్యం కాదు. ఒక ఆర్థిక సంవత్సరంలో (ఏప్రిల్ 1–మార్చి 31) మీ పొదుపు ఖాతాల్లో రూ .10 లక్షలకు మించి నగదు డిపాజిట్



చేస్తే ఆదాయ పన్ను శాఖకు నివేదించాలి. ఇలాంటి లావాదేవీలు అనేక ఖాతాల్లో విస్తరించినప్పటికీ బ్యాంకులు వాటిని బహిర్గతం చేయాల్సి ఉంటుంది.ఒక ఆర్థిక సంవత్సరంలో రూ .10 లక్షలకు మించి వస్తే ఏమి జరుగుతుంది?"రూ. 10 లక్షల పరిమితిని మించితే అధిక విలువ కలిగిన లావాదేవీగా పరిగణిస్తారు. ఆదాయపు పన్ను చట్టం, 1962 లోని సెక్షన్ 114 బి కింద బ్యాంకులు లేదా ఆర్థిక సంస్థలు ఈ విషయాన్ని ఆదాయపు పన్ను శాఖకు నివేదించాలి. ఒక్క రోజులో రూ.50,000 కంటే ఎక్కువ మొత్తంలో డిపాజిట్ చేస్తే, పాన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. మీకు పాన్ లేకపోతే ప్రత్యామ్నాయంగా ఫారం 60/61 సమర్పించాలి" అని ట్యాక్స్ 2విన్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు అభిషేక్ సోనీ అన్నారు.ఐటీ నోటీసులకు ఎలా స్పందిస్తారు? అధిక విలువ కలిగిన నగదు లావాదేవీలకు సంబంధించి ఆదాయ పన్ను శాఖ నుంచి ఒకవేళ నోటీసు వస్తే, ఆ లావాదేవీలకు సంబంధించి, తగిన ఆధారాలు ఉండాలి.

# కేటీఆర్ ని అరెస్ట్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండమవుతుంది

**హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**హుజూరాబాద్** పట్టణంలో శనివారం రోజున హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి కేటీఆర్ ని అరెస్ట్ చేస్తే తెలంగాణ ఉద్యమం కంటే ఎక్కువ ఉద్యమం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులను రాష్ట్రంలో తిరుగనివ్వమని, టెస్లా కంపనీని తీసుకొచ్చేందుకే కేటీఆర్ ఫార్ములా ఈ తెచ్చారన్నారు. అల్లు అర్జున్ ని అరెస్ట్ చేయడం ఎంత వరకు కరెక్ట్ అని, రేవంత్ ప్రభుత్వం నీ ప్రశ్నిస్తే కేసులు, జైలు అన్నట్లు పరిస్థితి ఉందన్నారు. లగచర్ల రైతుల అందరూ తిరుగబడితే నెల రోజుల నుంచి జైల్లో పెట్టారనీ, లగచర్ల రైతులను జైల్లో పెట్టడం సమంజసం కాదనీ, వారికి బెయిల్ రాకుండా ఎందుకు చేస్తున్నారన్నారు. బేడీలు వేసి పశువులను తీసుకెళ్లినట్లు హాస్పిటల్ కి తీసుకెళ్లారన్నారు.కేటీఆర్ ని ముట్టుకుంటే రాష్ట్రం మొత్తం అగ్నిగుండం అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బూదుకూరి రామారావు (పడవ) గురి స్వామి కొత్తగూడెం నుండి శబరిమలై వరకు సైకిల్ యాత్ర

**ఎక్స్ ఎంపీటీసీ కొల్లు పద్మ కొండలరావు దంపతులు సత్కరించడం జరిగింది**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 14** :లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీ వాసిచేయ బోతున్న విషయం తెలుసుకున్న ఎక్స్ ఎం పి టి సి శ్రీమతి కొల్లు పద్మ కొండలరావు ఇంటికి పిలిపించుకుని రామారావు స్వామిని సత్కరించి, తమవంతు సహకారం అంది ంచి, సైకిల్ యాత్ర విజయవంతం కావా లని హరిహర పుత్ర శ్రీ అయ్యప్ప స్వామి వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కొల్లు సంతోష్ స్వామి, సతీష్ స్వామి, నాగమణి, మణికంఠ, హంపీ, సోనాక్షి, తాహేర అక్షయ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు





**కోరుట్ల టౌన్, డిసెంబర్ 14:** కోరుట్ల మండలంలోని సంగేమ్ గ్రామంలో ఈరోజు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు ,జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు తిరుమల గంగాధర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ ,మాజీ ఎంపీటీసీ సభ్యులు వెంకా గౌడ్, శంకర్ గౌడ్, రామ్ చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గంగుల రణధీర్ దంపతులకు గర్రెపెల్లి మహేశ్వర శర్మ ఆశీర్వచనం



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 14:**కోరుట్ల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు గంగుల రణధీర్ జయలక్ష్మి దంపతులకు పౌరాణికప్రవర, ప్రవచన చక్రవర్తి శ్రీ శృంగేరీ శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డా.గర్రెపల్లి మహేశ్వరశర్మ ఆశీర్వచనం అందజేశారు. కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో జరుగుతున్న శ్రీ మార్కండేయ పురాణ ప్రవచన జ్ఞానయజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న రణధీర్ జయలక్ష్మి దంపతులకు గర్రెపెల్లి మహేశ్వర శర్మ ప్రత్యేక ఆశీర్వాదాలు అందజేశారు.

## పెడిమల్ల రాజు కుటుంబాన్ని పరామర్శించిన ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 14:**మన్నెగూడెంకు చెందిన కోరుట్ల పాత్రికేయులు పెడి మల్ల రాజు, ప్రభాకర్ల మాతృమూర్తి గంగుబాయి అనారోగ్యంతో బాధపడుతు సోమవారం మృతి చెందగా తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కోరుట్ల కు చెందిన పాత్రికేయులతో కలిసి శనివారం వారిని పరామర్శించారు.శనివారం మన్నెగూడెంలో పెడిమల్ల కుటింబీకులను కలిసిన నాయకులు మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని పెడి మల్ల గంగాధర్ వారి సోదరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెం ట డాక్టర్ బి సురేందర్ పాత్రికేయులు సామల్ల శ్రీనివాస్, , హైమద్, కత్తిరాజు శంకర్ నాయ కులు శనిగారపు రాజేష్,మనోజ్, శంభోజి మదు, మహారాజు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డైట్ మెనూ ప్రారంభోత్సవం వేడుక కార్యక్రమంలో పాల్గొని డైట్ మెనూ ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం పాయంవెంకటేశ్వర్లు

**ఎమ్మెల్యే పాయం కి గౌరవ వందనం చేసి ఘన స్వాగతం పలికిన ఎన్ సి సి విద్యార్థులు**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 14** :బూర్గంపాడు మండలం ఉప్పుసాక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల ఉప్పుసాక లో నిర్వహించిన డైట్ మెనూ ప్రారంభోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు అనంతరం సరస్వతీదేవి విగ్రహానికి,మహాత్మా గాంధీ విగ్రహానికి,సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ,అంబేద్కర్ విగ్రహాలకు కొబ్బరికాయలు కొట్టి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం పాయం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య కు ప్రధాన పాత్ర పోషిస్తూ విద్యార్థులకు పెద్ద పీఠం వేసిందని అనేక గ్రామాల నుంచి వచ్చి చదువుకునే విద్యార్థులకు హాస్టల్ వసతులను దృష్టిలో పెట్టుకుని డైట్ మెనూ ప్రారంభించిందని విద్యార్థుల తల్లిదండ్రులు మీ బిడ్డలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని మీ బిడ్డలు ఉన్నత చదువు చదివి రేపటి భవిష్యత్తుకు అనేక రంగాలలో ఉద్యోగాలు సాధించి దేశానికి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ!! శ్రీ!! ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ప్రజలపై మొయ్యలేని భారాన్ని మోపి రాష్ట్రంపై ఆర్థిక భారాన్ని పెంచిందని అయినా గాని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను నెరవేరుస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతుందని తెలియజేశారు అనంతరం ఎన్ సి సి విద్యార్థికి గోల్డ్ మెడల్ అందజేశారు అనంతరం విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో హాస్టల్లో భోజనం చేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీపాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు, పేరెంట్స్,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి.సమ్మె చేస్తున్న ఉద్యోగులతో చర్చలు జరపాలి

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 14** :గత ఐదు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారితో ప్రభుత్వం చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు.గత తొమ్మిది రోజులుగా ఆందోళన చేస్తూ సమ్మెలోకి దిగిన సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు సమస్యలను ఇంతవరకే ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో విద్యాలయాల్లో ఎక్కడ సమస్యలు అక్కడ నెలకొని ఉన్నాయని వారన్నారు దీనితో విద్యార్థులు తోటి ఉద్యోగస్తులు ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి వస్తుందని వారు తెలియజేశారు. 2023లో ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి నాడు ఇందిరాపార్క్ ధర్నా దగ్గర మీ సమస్య చాలా చిన్న సమస్య చిన్న టీ తాగే లోపు ఈ సమస్యను పరిష్కరించ వచ్చు అయినా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలను పరిష్కరింప చేస్తాం, పర్మినెంట్ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 370 రోజులు అవుతున్నా ఇప్పటివరకు కనీసం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెపై ఒక ప్రకటన గాని,అసెంబ్లీలో తీర్మానం గాని చేయలేదని వారన్నారు.వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో షెడ్యూల్ 75 జీవోలను కనీస వేతనాలపై చేస్తే ఈరోజు వరకు ఆ 75 జీవోలని అమలు చేయడం లేదని,దీనితో అందరికీ సరైన వేతనం రాకపోవడంతో అర్ధాలతో ఉద్యోగస్తులు అలమటించాల్సిన పరిస్థితి వస్తుందని తక్షణమే 75 జీవోలని అమలు చేయించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగస్తుల జీతాలను కనీస సౌకర్యాలను నెలకొల్పాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ వ్యవస్థను పర్మినెంట్ చేయాలని వారన్నారు. ఉద్యోగస్తులని ఓటు బ్యాంకు గా మాత్రమే చూడొద్దు చరిత్రను తిరగరాసే చరిత్రకారులుగా కూడా చూడాలని వారన్నారు.తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఉద్యోగస్తులతో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని వారన్నారు.ఈ సమ్మెకు ఐ ఎఫ్ టి యు పి డి ఎస్ యు మద్దతు తెలియజేశాయి.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు మంకెన వెంకటేశ్వర్లు,రాజేష్,శ్రీను,పి డి ఎస్ యు నాయకులు కౌశిక్ లు పాల్గొన్నారు.

## కుదునూరు మరియు దేవరపల్లి మధ్య ఉన్న పోడు భూముల విషయంలో అప్పటి సబ్ కలెక్టర్ భావేష్ మిశ్రా ఐఏఎస్

**ఇరు వర్గాలు ఆ భూములోకి వెళ్లకుండా 144 సెక్షన్ విధించినారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 14** :చర్ల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ 2008 నుండి ఇప్పటివరకు కుదునూరు మరియు దేవరపల్లి ఆదివాసీల పోడు భూముల విషయంలో కుదునూరు గ్రామానికి చెందిన కొంత మంది గిరిజనేతరులు దౌర్జన్యంగా ఆదివాసీల పోడు కొట్టిన భూముల్లోకి సొర బడి ఆదివాసులపై దాడులకు పాల్పడుతూ శాంతి భద్రతల కు విఘాతం కలిగిస్తున్న వారిపై గతంలో భద్రాచలం సబ్ కలెక్టర్గా పనిచేసిన భవేష్ మిశ్రా ఐఏఎస్ ఈయొక్క పోడు భూముల విషయంలో ఇరువర్గాల వారు ఆ భూమిలోకి వెళ్లకుండా 145 సెక్షన్ విధించారు కానీ ఆ యొక్క 145 సెక్షన్ ను గిరిజనేతరులు ఉల్లంఘించి ఆ భూమిలో కొంతమంది నాట్లు వేయగా మరి కొంతమంది ఆ భూమిని బ్లేడ్ డాక్టర్లతో సదును చేపిస్తున్నారని షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులకు హక్కులు ఉన్నప్పటికీ వారికే రక్షణ లేకుండా పోయిందని ఈ ప్రాంతంలో పోడు భూములు ఆదివాసులకు ఇస్తారా గిరిజనేతరులకు ఇస్తారా అన్నది ఐటీడీఏ అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు

ఐ టి డి ఏ లో ఆర్ఓఎఫ్ఆర్ సెక్షన్ లో కూడా పైసలిస్తే పట్టాలు మంజూరు అయితయనే ఆరోపణ కూడా వినిపిస్తున్నాయని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సోయం మంగవేణి కారం రాధా కారం మల్లయ్య సోడి భద్రయ్య కారం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**నూతన డైట్ మెనూ ప్రారంభం**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 14 :**
అశ్వారావుపేట మండలం వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన 108 వాహనాన్ని ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా ప్రారంభించారుఅనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలోని ముస్లిం మైనారిటీ బాలికల పాఠశాల సున్నం బట్టి గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ హాస్టల్లు రెసిడెన్షియల్ పాఠశాలలలో నూతనంగా డైట్ మెనూ కాస్మోటిక్ చార్జీలు పెంచినందువలన హాస్టళ్లను సందర్శించిన ఎమ్మెల్యేజారె ఆదినారాయణ ఐటీడీఏ పీవో బి రాహుల్ చేతుల మీదుగా నూతన మెనూ చార్ట్ ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేజారె ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో సమూలన మార్పులు తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తుందని నాణ్యమైన విద్యా బోధన పరిశుభ్రమైన ఆహారం అందించడానికి నూతన విధానాలను తీసుకొస్తుందని విద్య పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తు విద్యారంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకురావడానికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే పాఠశాలలు హాస్టళ్లకు నిత్యవసర వస్తువులు అందించే కాంట్రాక్టర్లు నాణ్యమైన సరుకులు అందించాలన్నారు ప్రతిరోజు అధికారుల పర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అదుపుతప్పి పత్తిలోడుతో వెళ్తున్న బొలెరో బోల్తా



**కొమరం భీం జిల్లా. సిర్పూర్. డిసెంబర్ 14,** :కౌటాల మండలం నుండి పత్తిలోడుతో వెళ్తున్న బొలెరో సిర్పూర్ మండలం నుండి మహారాష్ట్రకు వెళుతున్న క్రమంలో వెంకటరావుపేట గ్రామం వద్ద రోడ్డు గుంతలుగా ఉండటం వలన అదుపు తప్పి బోల్తా పడింది. ఎవరికి ఎలాంటి అపాయం జరగలేదు. బొలెరో వాహనం చెడిపోవడం జరిగింది. అంతర్ రాష్ట్ర రోడ్డుకు దగ్గరగా ఉన్న వెంకటరావుపేట్ రోడ్డు గుంతలుగా ఉండడం వలన రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

## బులోరా వాహనాన్ని సీజ్ చేస్తూ, నిందితునిపై కేసు నమోదు చేసిన బెజ్జూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్



**బెజ్జూర్: డిసెంబర్ 14,** కొమురంభీం (ఆసిఫాబాద్) జిల్లా బెజ్జూరు మండల కేంద్రానికి చెందిన నౌషద్ అనే వ్యక్తి బులోరా వాహనంలో అక్రమంగ తరలిస్తున్న పదిహేను క్వింటాల్ల పిడిఎస్ బియ్యాన్ని మహా రాష్ట్రకు తరలిస్తుండగా, బెజ్జూర్ ఎస్సై కొట్టే ప్రవీణ్ కుమార్ పక్కా సమాచారంతో, బెజ్జూర్ మండలంలో గల కృష్ణపల్లి గ్రామ సమీపం వద్ద పట్టుకున్నారు. బులోరా వాహనాన్ని తనిఖీ చేయగా అందులో పదిహేను క్వింటాళ్లు అక్రమ రేషన్ బియ్యం ఉన్నట్టుగా గుర్తించారు. అట్టి బులోరా వాహనాన్ని మరియు అక్రమంగ తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని సదరు పోలీస్ స్టేషన్ కి తరలించి, అతనిపై కేసు నమోదు చేయడమైనది, బెజ్జూర్ సబ్ ఇన్స్పెక్టర్ కొట్టే ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# కోతుల బెడదతో పెంబలెత్తుతున్న జనం ఊర్లో ఉన్న కోతులను అడవికి తరలించాలి

## ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎక్బాల్ హుస్సేన్ విన తి పత్రం సమర్పించిన మాజీ వార్డ్ సభ్యులు ఇఫ్ఫాత్ హుస్సేన్



**సిర్పూర్ టౌన్ డిసెంబర్ 14** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో కోతుల బెడద బాగా ఉండడంతో బెంబే లెత్తుతున్న జనం.కోతులతో తీవ్ర గాయాల పాలవు తున్నామని,వివిధ రకాల సరుకులు నష్టపోతున్నా మని, మండల కేంద్రంలో ఉన్న కోతులను అడవికి తరలించాలని, కోతులతో ఇబ్బంది పడుతున్న విష యాన్ని గ్రామస్తులు మాజీ వార్డు సభ్యులు ఇఫ్ఫాత్ హుస్సేన్ కు తెలపడంతో, ఇఫ్ఫాత్ ఆధ్వర్యం లో ఎఫ్.ఆర్.ఓ, ఎక్బాల్ కు వినతి పత్రం సమర్పిం చిన అనంతరం మాజీ వార్డు సభ్యులు ఇఫ్ఫాత్ హుస్సేన్ మాట్లాడుతూ! మండల కేంద్రంలో కోతులు గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను బెదిరిస్తూ, గాయ పరు స్తున్నాయి. కూలీలు రోజువారీ పనుల్లోకి వెళ్లాలంటే భయం భయంగా వెళుతున్నారు.గతంలో కోతులు పిల్లలపై, పెద్దల పై, వృద్ధుల పై దాడి చేసిన సంఘటనలు లేకపోలేదు.చివరికి ఇండ్లల్లో చొరబడి కిరాణా సామాన్లు నూనె ప్యాకెట్లు, పప్పు, ఉప్పు పిండి,కూర గాయల, అన్నం కూరలు తింటున్నాయని, అడ్డు బోయిన ఇంటి యజమా నుల మీద దాడులు చేస్తు న్నాయని,కోతుల విధ్వంసం దాడుల నుంచి ప్రజలను ఫారెస్ట్ అధికారులు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# గురుకులాల్లో నాణ్యమైన విద్య , నాణ్యమైన భోజనం అందిస్తున్నాము. డిఎస్ఓ వెంకటేశ్వర్లు



**గుర్రంపోడు : డిసెంబర్:14:**గురుకులాల్లో నాణ్యమైన భోజనంతో పాటు విద్య లభిస్తుందని మండల ప్రత్యేక అధికారి డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు అన్నా రు. శనివారం మండలంలోని పిట్టల గూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల కళా శాలలో నూతన కామన్ డైట్ మెనూను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరల అనుగుణంగా ప్రభుత్వం 40% డైట్ చార్జీలు పెంచిందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారుక్, ఏ ఎస్ రాజశేఖర్, డీటీలు ఫరీద్, దీపక్, ఆర్ఐసిఎస్ రావుల సైదులు గౌడ్, పంచాయతీ కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు.

# సాలూరు కోర్టు లో లోక్ అదాలత్ లో కేసులు పరిష్కారం



**మన్యం పార్వతీపురం జిల్లా,సాలూరు,డిసెంబర్ 14,**
సాలూరు లో జూనియర్ కోర్టు లో జడ్జి కే.రమేష్ ఆద్వర్యం లో మెగా,జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా సివిల్, క్రిమినల్,ఇతర, కేసులు, మొత్తం 511 కేసులు,పరిష్కారం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు సంఘం అధ్యక్షుడు తాడ్డి తిరు పతి రావు,సబ్బాన వేణు గోపాల్ రావు,కర్రి సన్యాసి రావు,యస్. శ్రీనివా సరావు, ముం ీపా ఢీ,కె.అక్ష్మణరావు,వి.కే.శర్మ,ఆర్ సూర్యనారాయణ.జి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పేదవాడి అభివృద్ధె కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**గార్ల :డిసెంబర్ 14,** :తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి నిరుపేదకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విశ్రమించేది లేదని, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక కమిటీ అధ్యక్షుడు తాళ్ళ పల్లి కృష్ణ గౌడ్ అన్నారు , స్థానిక గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ మాట్లాడుతూ రాష్ట్రం లో గృహ జ్యోతి,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్,పేదలకు అందుబాటులో వైద్యం కోసం 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ పథకం,సంక్షేమ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీల పెంపు, నిరుద్యోగ నిర్మూలన కోసం ప్రభు త్వం చేపట్టిన ఉద్యోగాల నోటిఫికేషన్, ప్రస్తుతం రాష్ట్రంలో గూడు లేని నిరుపే దలకు ఇందిరమ్మ ఇండ్లను కట్టించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చడంలో



ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని ఇంకా ఎవరికైనా గృహ జ్యోతి అనగా 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగదారులకు కరెంటు విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులను కలిసి పరిష్కరించుకోవాలని కోరారు, బి ఆర్ ఎస్ పార్టీ మాయ మాటలను నమ్మకుండా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ప్రజలందరూ తోడ్పాటు అందించాలని అలాగే మండలంలోని బూత్ లెవెల్ గ్రామ శాఖ అధ్యక్షులు సర్వే అధికారులతో పాటు ఉంటూ ప్రజలకు అధికారులకు సహక రించాలని ,ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరుగు తుం దనీ వారన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జర్పులా పృథ్వి రాజ్ నాయక్ ,బనో త్ హతీరం నాయక్, దీకోండ రాము, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ యా కుబ్ పాషా, మాజీ సర్పంచ్ బదవత్ రవి, బొడ్డు నరసింహారావు, రిత్విక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నూతన డైట్ మెనూను ఆవిష్కరించిన ప్రతేక్య అధికారి,పి.సత్యనా రాయణ

## గురుకులాల్లో నాణ్యమైన విద్య, భోజనం



**సిర్పూర్ టౌన్:డిసెంబర్ 14,** :గురుకులాల్లో నాణ్యమైన భోజనంతో పాటు విద్య లభిస్తుందని మండల ప్రత్యేక అధి కారి,ఎంపీడీవో పి.సత్యనారాయణ అన్నా రు.శనివారం మండల కేంద్రంలోని సిర్పూ ర్(టి) సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో నూతన కామన్ డైట్ మెనూను ఆవిష్కరించాడానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రు.ఈ సందర్భంగా మం డల అభివృద్ధి అధికారి సత్యనారాయణ మాట్లా డుతూ! జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నూతన డైట్ మెనూ ప్రారం భించిందని ప్రస్తుతం పెరిగిన ధరల అనుగుణం గా ప్రభుత్వం 40% డైట్ చార్జీలు పెంచిందని అన్నా రు. విద్యార్థులు ఈ అవకా శాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు.అనంతరం ప్రిన్సిపల్ శారద, సిబ్బంది, విద్యార్థినులతో కలిసి సహా పంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శారద,సిబ్బంది,విద్యార్థిని లు,తల్లిదండ్రులు తదితరు లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అంతంత మాత్రమే సిపిఎం పార్టీ ఇంటింటా సర్వేలో వెల్లడి



**గార్ల :డిసెంబర్ 14,**
:సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీల, ప్రభుత్వ పథకాలు సంపూర్ణంగా ప్రతి కుటుంబాలకు అందుతున్నాయా లేదా అనే విషయాలపై క్షేత్రస్థాయిలో సిపిఎం పార్టీ చేపట్టిన ఇంటింటి సర్వే అనేక కుటుంబాలకు నిరాశాన్ని మిగిల్చాయి.హనుమంతుని బజార్లో కొన్ని కుటుంబాలకు గ్యాస్ సబ్సిడీ, కరెంటు బిల్లు సబ్సిడీ, వృద్ధాప్య పింఛన్, రేషన్ కార్డులు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పథకాలు వారికి రాకపోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలతో ఎస్.కె మూలాన ఎస్.కె నజీమా ఎస్.కె సమీరా భాష సురేఖ ఎస్.కె జనాభి భాష ఉషారాణి ఎస్.కె సాకిర ఇందిరమ్మ ఇల్లు ఎవరికి రాలేదు వెంటనే ప్రభుత్వ సర్వేలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గార్ల మండలంలోని అనేక గ్రామాలు, తండాలలోని చాలా కుటుంబాలకు పథకాలు అందకా ఇబ్బందులు పడతా ఉంటే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాత్రం పూర్తిస్థాయిలో పథకాలు అందుతున్నట్లు తప్పుడు సమాచారాలు ఇస్తూ అభివృద్ధిని భ్రష్టు పట్టిస్తున్నారని సిపిఎం పార్టీ నాయకులు మండిపడ్డారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే అందేలా చేయాలని వారు రాస్తారోకోలు రాలేదు చేపట్టిన ప్రభుత్వ మెడలు వంచి ప్రభుత్వ పథకాలు పేదోడికి అందేలా చేస్తామన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన డైట్ మెనూ ప్రారంభించిన జిల్లా ఎస్పీ డివి. శ్రీనివాస్ రావు



**సిర్పూర్ టౌన్:డిసెంబర్ 14,** :గురుకులాల్లో నాణ్యమైన భోజనంతో పాటు విద్య లభిస్తుందని,నూతన డైట్ మెనూ ప్రారంభించిన జిల్లా ఎస్పీ డివి. శ్రీనివాస్ రావు.

శనివారం సిర్పూర్(టి) మండల కేంద్రంలోని కాగజ్ నగర్ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో నూతన కామన్ డైట్ మెను ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, వసతి గృహ ప్రిన్సిపాల్,సిబ్బంది విద్యా ర్థినులు, తల్లిదండ్రులతో కలిసి నూతన డైట్ మెనూ ఆవిష్కరించారు.ఈ సం దర్భంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు మాట్లాడు తూ!తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన డైట్ మెనూ ప్రారం భించిందని, ప్రస్తుతం పెరి గిన ధరల అనుగుణంగా ప్రభుత్వం 40% డైట్ చార్జీ లు పెంచిందని అన్నారు. విద్యార్థినిలు మంచి ఆహా రం తీసుకొని ఆరోగ్యంతో పాటు చదువుపై శ్రద్ధ పెట్టా లని, పేదరికాన్ని జయించా లంటే చదువు ఒకటే ఉత్తమ మార్గమని అన్నారు.ఈ అవకాశాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవా లన్నారు.ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాకారం చేసుకునేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ సిబ్బంది,విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.ఈ కార్యక్రమం లో వసతి గృహ సిబ్బంది, విద్యార్థినిల ు,తల్లి దం డులు కౌటాల సిఐ రమేష్, సిర్పూర్(టి)ఎస్.ఐ,కమ లాకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అన్ని గిరిజన సంక్షేమ హాస్టళ్లలో ఒకటే డైట్ మెనూ

**పెంచికలపేట్ : డిసెంబర్ 14** తెలంగాణ రాష్ట్రంలో కొన్ని రోజులుగా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో కల్తీ ఆహారం తినడం వలన 42 మంది విద్యార్థులు చనిపోవడమే గాక, చాలామంది ఆసుపత్రుల పాలయ్యారు. ఇటువంటి పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వం విద్యార్థుల కోసం ఒక కొత్త నియమం ప్రవేశపెట్టింది. పెంచికలపేట్ మండలం ఎల్లూర్ గ్రామ గిరిజన సంక్షేమ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఓ ఆల్బర్ట్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు పోషకాహారం అందించడానికి వసతి గృహాల్లో కొత్త మెనూ ప్రభుత్వం ప్రారంభించింది. దీనికోసం 40 శాతం కాస్మోటిక్, చార్జీలను 200కు పెంచిన నేపథ్యంలో ప్రస్తుతం మెనూ లో మార్పులు చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి వసతి గృహాల్లో కొత్త మెనూ ప్రారంభం కానుంది. ఒక్కో వారం మెనూ మారుతుండగా.. నెలకు రెండు,సార్లు , చికెన్ విద్యార్థులకు పెడతరన్నారు. వీటితో పాటు ఉడికించిన గుడ్లు, బ్రేక్ టైమ్‌లో పండ్లు, మిల్లెట్, బిస్కెట్లు ఇస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న



సంక్షేమ వసతి గృహాల్లో పోషకాహారంతో పాటు రుచికరమైన భోజనం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం మెనూ మార్చింది. నెలకు రెండు సార్లు లంచ్‌లో చికెన్ , మిగతా రోజుల్లో అయితే ఉడికిం చిన కోడిగుడ్లు, ఫ్రైడ్ ఎగ్ పెట్టలన్నారు. వీటితో పాటు కిచిడీ, చపాతీ, ఇడ్లీ, వడ, పూరి, బోండా, పులిహోరతో పాటు రాగిజావ, పాలు వంటివి ఇవ్వనున్నారు. బ్రేక్ సమయాల్లో ఏదైనా పండు ఇవ్వడంతో పాటు పెసర్లు, బటానీలు, మిల్లెట్ బిస్కెట్లు ఇవ్వనున్నారు. విద్యార్థుల తల్లి దండ్రులకు ప్రతి ఒక్కటి ప్రత్యక్ష గా చూపిస్తూ ఎంపిడిఓ వివరించారు. విద్యార్థులు ఇక కష్టపడి చదివి ప్రయోజకులు కావాలన్నారు.ఈ కార్యక్రమములో పెంచికలపేట్ ఎస్ఐ కొమురయ్య, పెంచికలపేట్ ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ . గోపాల్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ అలం సకారాం, విటీడిఎ చైర్మన్ అశోక్ మరియు ఉపాధ్యాయిలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాగజ్నగర్ ఆశ్రమ పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య

## నూతన డైట్ మెనూ ప్రారంభం




**సిర్పూర్ కాగజ్నగర్ డిసెంబరు 14:**కాగజ్నగర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నూతన డైట్ మెనూ మరియు తల్లితండ్రుల సమావేశం ప్రధానోపా ధ్యాయులు ఎం. రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ప్రభుత్వం డైట్ చార్జీలను 40% పెంచడాన్ని ఆయన అభినందించారు. విద్యార్థులు మంచి ఆహారం తీసుకుని చదువుల్లో రాణించాలనీ, ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కమిషనర్ నృత్యాలు ఆస్వాదించి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు.

# శ్రీశైలంలో వైభవంగా పౌర్ణమి పూజలు.. ఘనంగా భ్రమరాంబ అమ్మవారి పల్లకీ ఉత్సవం



**శ్రీశైల :** జ్యోతిర్లింగం, శక్తిపీఠ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో మార్గశిరమాసం పౌర్ణమి సందర్భంగా శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అలాగే, లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ పరివార దేవతలకు అర్చన, అభిషేకాలు నిర్వహించినట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. సాయంత్రం ఆలయ ప్రాకారంలో స్వామి అమ్మవార్లను పల్లకీలో వేంచేపు చేశారు. ఆ తర్వాత ప్రత్యేక పూజలానంతరం క్షేత్ర గిరి ప్రదక్షిణ నిర్వహించారు. అర్చక వేదపండితులు భక్తులు శివనామస్మరణ చేస్తూ నందిమండపం నుంచి బయలువీరభద్రస్వామి ఆలయం మీదుగా సాగిన గిరిప్రదక్షిణ నిర్వహించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పౌర్ణమి సంధ్యా సమయంలో భ్రమరాంబ అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు.
అనంతరం ఊయల సేవ, పల్లకీసేవ జరిపారు.ప్రత్యేక పుష్పాలతో అలంకరించిన ఊయలలో స్వామి అమ్మవార్లను ఆశీనులను చేసి అష్టోత్తర నామావళిని అర్చకులు పఠించారు. అనంతరం స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేపు చేసి ఆలయ ప్రదక్షిణగా అర్చక వేదపండితులు ఉత్సవం జరిపించారు. ఉభయ దేవాలయాల్లో పౌర్ణమి ప్రత్యేక పూజా కార్యక్రమాలో భక్తులు పాల్గొనేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో ఉండే భక్తుల సౌకర్యం కోసం నిర్వహిస్తున్న పరోక్షసేవకు విశేష ఆదరణ లభిస్తుందని ఈవో తెలిపారు. నిత్య ఆర్జిత సేవలతోపాటు ప్రతి పౌర్ణమికి భ్రమరాంబ అమ్మవారికి జరిపే లక్ష కుంకుమార్చనలో భక్తులు తమ గోత్రనామాలను ముందుగా నమోదు చేయించుకుని అమ్మవారి శ్రీచక్రార్చన కుంకుమ ప్రసాదం స్వీకరిస్తున్నారు. పరోక్ష సేవలో పాల్గొనే భక్తులు వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని ఈవో శ్రీనివాసరావు కోరారు.

# మారుతి, టాటా, మహీంద్రా బాటలో కియా.. జనవరి నుంచి కార్ల ధరలు పెంపు.. ఎంతంటే..?!



**హైదరాబాద్** :ఆడి ఇండియా, హ్యుండాయ్ మోటార్ ఇండి యా, మారుతి సుజుకి బాటలో మరో కార్ల త యారీ సంస్థ కియా ఇండియా వచ్చి చేరింది. జనవరి నుంచి కార్ల ధరలు రెం డు శాతం పెంచు తున్నట్లు ప్రకటించింది. కమో డిటీ ధరలు, సప్లయ్ చెయిన్ కాస్ట్స్ పెరిగి పోవడంతో కార్ల ధరలు పెంచుతున్నట్లు తెలిపింది. ఈ నెల 19న కంపాక్ట్ ఎస్‌యూవీ సిరోస్ తోపాటు సోనెట్, సెల్టోస్, కరెన్స్, కార్నివాల్, ఈవీ6, ఈవీ9 కార్లను భారత్ మార్కెట్లో విక్రయిస్తోంది.‘మా కస్టమర్లకు అత్యంత నాణ్యతతో కూడిన అడ్వాన్స్ టెక్నాలజీతో రూపొందించిన వాహనాలను ఉంది.

# టెస్టుల్లో క్రిస్‌గేల్ సిక్సర్ల రికార్డ్‌ని సమం చేసిన న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్.. ఇదెలా సాధ్యమంటే?



టెస్టుల్లో న్యూజిలాండ్ విధ్వంసకర ఓపెనర్ క్రిస్‌గేల్ రికార్డ్‌ను న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ టిమ్ సౌథీ సమం చేశాడు. అది కూడా బ్యాటింగ్‌లో సిక్సర్ల రికార్డ్ కావడం ఇప్పుడు అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఒక ఫాస్ట్ బౌలర్‌కి ఇదెలా సాధ్యమైంది? అని నెటిజన్లు తెగ చర్చిస్తున్నారు.టాప్ ఆర్డర్ విఫలమైన చోట సిక్సర్లుఇంగ్లాండ్‌తో హామిల్టన్ వేదికగా శనివారం ప్రారంభమైన మూడో టెస్టు మ్యాచ్‌లో 10 బంతులు ఎదుర్కొన్న టిమ్ సౌథీ ఒక ఫోర్, 3 సిక్సర్ల సాయంతో 23 పరుగులు చేసి ఔటయ్యాడు. న్యూజిలాండ్ జట్టులోని టాప్ -7 బ్యాటర్లు కనీసం ఒక్క సిక్స్ కూడా కొట్టలేకపోయిన పిచ్‌పై టిమ్ సౌథీ సునాయాసంగా 3 సిక్సర్లు కొట్టడం గమనార్హం.తొలి రోజు కివీస్ 315/9సౌథీ జోరుతో 300లోపే ఆలౌట్ అయ్యేలా కనిపించిన న్యూజిలాండ్ టీమ్.. ఈరోజు ఆట ముగిసే సమయానికి 315/9తో నిలిచింది. ఆ జట్టులో కెప్టెన్ టామ్ లాథమ్ (63), మిచెల్ శాంట్నర్ (50) హాఫ్ సెంచరీలతో సత్తాచాటారు. ఇంగ్లాండ్ బౌలర్లు మాథ్యూ పోట్స్, అట్కిసన్ చెరో మూడు వికెట్లు, బ్రైడన్ రెండు, బెన్ స్టోక్స్ ఒక వికెట్ పడగొట్టారు.2008 నుంచి టెస్టుల్లో ఆడుతున్న టిమ్ సౌథీ.. ఇప్పటి వరకు 107 టెస్టు మ్యాచ్‌లు ఆడి 2243 పరుగులు చేశాడు. ఇందులో 215 ఫోర్లు, 98 సిక్సర్లు ఉన్నాయి.టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు బాదిన బ్యాటర్ల జాబితాని ఓసారి పరిశీలిస్తే.. టాప్-5లో టిమ్ సౌథీ నిలిచాడు.బెన్ స్టోక్స్ - 133 సిక్సర్లతో టాప్‌లో ఉండగా..బ్రెండన్ మెకల్లమ్ - 107 సిక్సర్లుఆడమ్ గిల్‌క్రిస్ట్ - 100 సిక్సర్లుటిమ్ సౌథీ - 98 సిక్సర్లుక్రిస్ గేల్ - 98 సిక్సర్లతో టాప్-5లో కొనసాగుతున్నారుటాప్ రికార్డ్‌పై సౌథీ కన్ను36 ఏళ్ల టిమ్ సౌథీ.. టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డ్‌ను కూడా బద్దలు కొట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

ప్రతి మ్యాచ్‌లోనూ టిమ్ సౌథీ దూకుడుగా ఆడుతున్నాడు. వికెట్ గురించి కంగారు లేకుండా బంతిని బలంగా హిట్ చేస్తున్నాడు. అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్ల జాబితాలో.. టాప్-5లో ఇప్పుడు యాక్టీవ్ క్రికెటర్లుగా బెన్‌స్టోక్స్, టిమ్ సౌథీనే ఉండటం గమనార్హం. మిగిలిన ముగ్గురు ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించారు.

# ఒకరి ప్రేమ దక్కినప్పుడు మనమూ తిరిగి ప్రేమించాలి.. ఎంగేజ్‌మెంట్ ఫొటో షేర్ చేస్తూ పీవీ సింధూ పోస్ట్..!



స్టార్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ఎంగేజ్‌మెంట్ ఘనంగా జరిగింది. వెంకట దత్తసాయితో త్వరలోనే వివాహం జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎంగేజ్‌మెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ సింధు, వెంకట దత్తసాయి రింగ్స్ మార్చుకున్నారు. ఎంగేజ్‌మెంట్ ఫొటోను సింధు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో పంచుకున్నది. ఈ సందర్భంగా 'ఒకరి ప్రేమనకు దక్కిన సమయంలో.. తిరిగి మనం ప్రేమించాలి' అని క్యాప్షన్‌తో ఫొటోను షేర్ చేసింది. ఎంగేజ్‌మెంట్ సందర్భంగా ఇద్దరూ కేక్ కట్ చేశారు. ఇక పీవీ సింధు వివాహ వేడుక ఈ నెల 22న రాజస్థాన్‌లో జరుగనున్న విషయం తెలిసిందే. ఉదయ్‌పూర్‌లోని ప్యాలెస్‌లో వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.కాబోయే వరుడు హైదరాబాద్‌కు చెందిన ఐటీ ప్రొఫెషనల్. పొసిడెక్స్ టెక్నాలజీస్‌లో వెంకట దత్త సాయి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. వివాహం అనంతరం 24న హైదరాబాద్‌లో రిసెప్షన్‌ను నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో పరిచయం ఉండగా.. నెల రోజుల కిందట పెళ్లి ఫిక్స్ చేశారు. అయితే, జనవరి నుంచి సింధు వరుస టోర్నీలు ఆడనున్నది. అందుకే సాధ్యమైనంత తొందరగా పెళ్లి చేయాలని భావించినట్లు పీవీ సింధు తండ్రి తెలిపారు. డిసెంబర్ 22న పెళ్లికి ముహూర్తం నిర్ణయించామని.. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఉంటుందని తెలిపారు. సింధుకు రాబోయే సీజన్ కీలకమైందని.. దాంతో త్వరలోనే ప్రాక్టీస్ చేయనుందని తండ్రి రమణ పేర్కొన్నారు. పెళ్లి వేడుకలు ఈ నెల 20 నుంచి మొదలుకానున్నట్లు వివరించారు.

# గబ్బా టెస్ట్‌కు వరుణుడి దెబ్బ నిలిచిన ఆట

## సిరాజ్‌పై ఆస్ట్రేలియా ఫ్యాన్స్ వల్గర్ కామెంట్స్



గబ్బా టెస్ట్‌కు తొలిరోజే వరుణుడి అడ్డంకి ఎదురైంది. వర్షం కారణంగా తొలి సెషన్‌లో 13 ఓవర్లు మాత్రమే ఆట సాధ్యమైంది. దాదాపు గంటన్నరకుపైగా ఆట తుడిచిపెట్టుకుపోయింది. వర్షం తీవ్రత తగ్గకపోవడంతో అంపైర్లు లంచ్ బ్రేక్ ప్రకటించారు. లంచ్ తర్వాత కూడా ఆట కొనసాగుతుందా? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది.28 పరుగులు...గబ్బా టెస్ట్‌లో టాస్ గెలిచిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ...ఆస్ట్రేలియాకు బ్యాటింగ్ అప్పగించాడు. మ్యాచ్ మొదలైన కొద్ది సేపటికే వర్షం పడటంతో అరగంటపైనే ఆట నిలిచిపోయింది. ఆ తర్వాత వర్షం తగ్గడంతో తిరిగి మ్యాచ్‌ను మొదలుపెట్టారు.మళ్లీ వరుణుడు ప్రతాపం చూపించడంతో ఆటను నిలిపివేశారు. మ్యాచ్ నిలిచిపోయే సమయానికి ఆస్ట్రేలియా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 13.2 ఓవర్లలో 28 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా 19 పరుగులు, మెక్ స్వీనీ 4 పరుగులతో క్రీజులో ఉన్నారు.రెండు మార్పులు...గబ్బా టెస్ట్‌లో టీమిండియా తుది జట్టులో రెండు మార్పులు చేసింది. అశ్విన్ బదులు జడేజా...హర్షిత్ రాణా స్థానంలో ఆకాష్ దీప్ జట్టులోకి వచ్చారు.సిరాజ్‌పై వల్గర్ కామెంట్స్.గబ్బా టెస్ట్‌లో సిరాజ్ బౌలింగ్‌కు దిగిన టైమ్‌లో అతడిని ఆస్ట్రేలియా అభిమానులు టార్గెట్ చేశారు. సిరాజ్‌పై వల్గర్ కామెంట్స్ చేశారు. ఆస్ట్రేలియా ఫ్యాన్స్ కామెంట్స్‌ను ఇండియా క్రికెట్ అభిమానులు తప్పుపడుతోన్నారు. ఆటలో కొన్నిసార్లు ఆవేశానికి లోనవ్వడం సహజమని. అంత మాత్రానికే వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదంటూ చెబుతోన్నారు.సిరాజ్ వర్సెస్ హెడ్.పింక్ బాల్ టెస్ట్‌లో ట్రావిస్ హెడ్‌తో సిరాజ్ పలుమార్లు మాటల యుద్ధానికి దిగారు. ఈ టెస్ట్‌లో సెంచరీ చేసిన ట్రావిస్ హెడ్‌ను సిరాజ్ ఔట్ చేశాడు. అతడిని పెవిలియన్ వెళ్లిపొమ్మన్నట్లుగా చేతులతో సైగలు చేస్తూ సంబరాలు చేసుకున్నాడు సిరాజ్. అతడిపై ట్రావిస్ హెడ్ నోరుపారేసుకున్నాడు. ఈ ఇద్దరి గొడవను మ్యాచ్ రిఫరీ సీరియస్‌గా తీసుకున్నాడు.సిరాజ్ మ్యాచ్ ఫీజులో ఇరవై శాతం కోత విధించారు. అంతే కాకుండా అతడికి ఒక డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చారు. ట్రావిస్ హెడ్‌కు మాత్రం ఎలాంటి పనిష్‌మెంట్ విధించకుండా వదిలేశారు. ట్రావిస్ హెడ్‌తో సిరాజ్ గొడవను ఉద్దేశించే గబ్బా టెస్ట్‌లో టీమిండియా పేసర్‌ను ఆస్ట్రేలియా ఫ్యాన్స్ టార్గెట్ చేశారు.

# వరల్డ్ చాంపియన్ గుకేశ్‌కు టెస్లా బాస్ కంగ్రాట్స్





ప్రపంచ చెస్ చాంపియన్‌గా 18 ఏళ్ల గుకేశ అవతరించిన విషయం తెలిసిందే. సింగపూర్‌లో జరిగిన ఫిడే వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్‌లో చైనా క్రీడాకారుడు డింగ్ లిరెన్‌ను ఓడించి అతను విశ్వ విజేతగా నిలిచాడు. ఆ టైటిల్‌ను అందుకున్న అతిపిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. ఈ నేపథ్యంలో గుకేశ్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది.సినీ, రాజకీయ, క్రీడా పరిశ్రమల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా గుకేశ్‌పై ప్రపంచ కుబేరుడు, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ సైతం అభినందనలు తెలిపారు. ఎక్స్ వేదికగా గుకేశ్‌కు కంగ్రాట్స్ చెబుతూ స్పెషల్ పోస్టు పెట్టారు. ప్రస్తుతం మస్క్ ట్వీట్ వైరల్ అవుతోంది.

# మూడో టెస్ట్‌లో టాస్ గెలిచిన టీమిండియా ఆస్ట్రేలియా బ్యాటింగ్ జట్టు నుంచి అశ్విన్ ఔట్



ఆస్ట్రేలియాతో జరుగుతోన్న మూడో టెస్ట్‌లో టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకున్నది. గబ్బా పిచ్‌పై గత ఏడు టెస్టుల్లో తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు ఓటమి పాలైంది. ఈ నేపథ్యంలో టాస్ గెలవడం టీమిండియాకు కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తోన్నాయి.

రెండు మార్పులు.రెండో టెస్ట్‌లో ఓటమి కారణంగా గబ్బా టెస్ట్‌లో తుది జట్టులో టీమిండియా రెండు మార్పులు చేసింది. అశ్విన్ బదులు జట్టులోకి మరో సీనియర్ స్పిన్నర్ జడేజా వచ్చాడు. హర్షిత్‌రాణాను పక్కనపెట్టి ఆకాశ్‌దీప్‌అవకాశం ఇచ్చారు. నితీష్‌రెడ్డిని జట్టు నుంచి తప్పించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. రెండు టెస్టుల్లో బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో రాణించడంతో అతడికి సెలెక్టర్లు మరో ఛాన్స్ ఇచ్చారు.కోహ్లి...రోహిత్‌పైనే దృష్టి.గబ్బా టెస్ట్‌లో విరాట్ కోహ్లి, రోహిత్ ఎలా ఆడుతారన్నది ఆసక్తికరంగా మారింది. తొలి టెస్ట్‌లో సెంచరీతో అదరగొట్టిన కోహ్లి...రెండు టెస్ట్‌లో ఆ ఫామ్ కొనసాగించలేకపోయాడు. మరోవైపు ఆరో స్థానంలో బ్యాటింగ్ దిగిన రోహిత్ కూడా దారుణంగా నిరాశపరిచాడు. వీరిద్దరు రాణించడం జట్టుకు కీలకంగా మారింది.మూడో టెస్ట్‌లోనూ రోహిత్ ఆరో స్థానంలోనే బ్యాటింగ్ దిగనున్నట్లు తెలుస్తోంది. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భారత ఇన్నింగ్స్‌ను ఆరంభించబోతున్నారు.

బోలాండ్ స్థానంలో.మరోవైపు ఆస్ట్రేలియా కూడా తుది జట్టులో ఓ మార్పు చేసింది. బోలాండ్‌ను పక్కనపెట్టి జోస్ హేజిల్‌వుడ్‌ను తుది జట్టులోకి తీసుకుంది. గబ్బా స్టేడియంలో టీమిండియా రికార్డులు మాత్రం గొప్పగా లేవు. ఈ పిచ్‌పై ఇప్పటివరకు ఏడు టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన టీమిండియా ఐదింటిలో ఓడిపోయింది. ఒక్క మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది.సిరీస్ సమం.కాగా టెస్ట్ సిరీస్ ప్రస్తుతం 1-1 తో సమంగా ఉంది. ఫస్ట్ టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించగా...రెండో టెస్ట్‌లో ఆస్ట్రేలియా గెలిచింది.టీమిండియా తుది జట్టు ఇదే... యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, రోహిత్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, జడేజా, బుమ్రా, సిరాజ్, ఆకాష్ దీప్‌ఆస్ట్రేలియా తుది జట్టు ఇదేఉస్మాన్ ఖవాజా, స్వీనీ, లబుషేన్, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ క్యారీ, పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, నాథన్ లయాన్, హేజిల్‌వుడ్

# బ్రిస్బేన్‌లో ఎడతెరిపిలేని వర్షం.. మూడో టెస్ట్ తొలిరోజు వర్షార్పణం..!

బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా-భారత్ మధ్య బ్రిస్బేన్ గబ్బా స్టేడియంలో మూడో టెస్ట్ శనివారం మొదలైంది. వర్షం కారణంగా తొలిరోజు కేవలం 13.2 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. ఆట ముగిసే సరికి ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా 19 పరుగులతో, నాథన్ మెక్‌స్వీనీ నాలుగు పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. మ్యాచ్ మొదలయ్యాక తొలిసారి 5.3 ఓవర్ల సమయంలో వర్షం కురిసింది. దాంతో దాదాపు 20 నుంచి 25 నిమిషాల వరకు మ్యాచ్ ఆగిపోయింది. మళ్లీ 13.2 ఓవర్ల వద్ద మరోసారి వర్షం మొదలుకావడంతో ఆటను నిలిపివేయాల్సి వచ్చింది. ఆ తర్వాత మ్యాచ్‌కు వాతావరణం అనుకూలించలేదు. తొలిరోజు మ్యాచ్ వర్షార్పణం కావడంతో రెండోరోజు 98 ఓవర్ల వేయనుండగా.. మ్యాచ్ నిర్ణీత సమయానికంటే అరగంట ముందే మొదలుకానున్నది.ండో రోజు మ్యాచ్ భారత కాలమానం ప్రకారం.. ఉదయం 5.20 గంటలకు ప్రారంభం కానున్నది. గబ్బా వేదికగా మొదలైన మూడో టెస్ట్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా రెండు మార్పులు చేసింది. రవిచంద్రన్ అశ్విన్, హర్షిత్ రాణాను పక్కనపెట్టి.. రవీంద్ర జడేజా, ఆకాశ్ దీప్‌కు తుదిజట్టుల్లో ఛాన్స్ ఇచ్చింది. అదే సమయంలో ఆస్ట్రేలియా జట్టు స్కాట్ బోలాండ్ స్థానంలో జోష్ హేజిల్‌వుడ్‌ని తీసుకున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇప్పటికే భారత్-ఆస్ట్రేలియా జట్లు చెరో మ్యాచ్ గెలిచాయి. కీలకమైన మూడో టెస్ట్‌లో ఎలాగైనా విజయం సాధించాలనే పట్టుదలతో టీమిండియా ఉన్నది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరాలంటే ఈ సిరీస్‌లో మిగతా మ్యాచ్‌లన్నీ గెలవాల్సిందే. అదే సమయంలో ఆస్ట్రేలియాది సైతం ఇదే పరిస్థితి.



# బంతి స్వింగ్ అవడం లేదు.. స్టంప్ కెమెరాల్లో బుమ్రా మాటలు రికార్డు..!



బోర్డర్ గవాస్కర్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా మూడో టెస్ట్ ప్రారంభమైంది. గబ్బా టెస్ట్‌లో తొలిరోజు వర్షం కారణంగా కేవలం 13.2 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. అయితే, గబ్బా పిచ్ పేసర్లకు అనుకూలించే అవకాశం ఉండడంతో కెప్టెన్ రోహిత్ శర్మ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, గబ్బా పిచ్ ఫాస్ట్ బౌలర్లకు పెద్దగా అనుకూలించలేదు. టీమిండియా బౌలర్లు 13.2 ఓవర్లు వేసినా ఒక్క వికెట్ తీయలేకపోయారు. బ్రిస్బేన్‌లో ఆకాశం మేఘావృతమై ఉండడంతో పాటు పిచ్‌పై గడ్డి ఉండడంతో వికెట్‌కు అనుకూలంగా ఉంటుందని భావించారు.అయితే, బుమ్రా, సిరాజ్ విసిరిన బంతులు ఏమాత్రం స్వింగ్ కాకపోవడంతో బౌలర్లు కాస్త నిరాశకు గురయ్యారు. బంతి స్వింగ్ అవడం లేదని బుమ్రా చెప్పిన మాటలు స్టంప్ మైక్‌లో రికార్డయ్యాయి. మూడో టెస్ట్‌లో తొలిరోజు ఆటముగిసే సరికి 13.2 ఓవర్లలో ఆస్ట్రేలియా జట్టు వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఉస్మాన్ ఖవాజా 19 నాటౌట్‌గా ఉన్నారు.

# వర్షంతో తొలి రోజు ఆట నిలిపివేత.. 98 ఓవర్ల బౌలింగ్



బ్రిస్బేన్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడవ టెస్టు తొలి రోజు ఆట వర్షం వల్ల నిలిచిపోయింది. టీ బ్రేక్ తర్వాత ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ టైంకు ఆస్ట్రేలియా తన మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 28 రన్స్ చేసింది. ఉస్మాన్ ఖవాజా, నాథన్ మెక్‌స్వీనే .. క్రీజ్‌లో ఉన్నారు. ఇద్దరూ బుమ్రా బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. 13.2 ఓవర్లలో ఆస్ట్రేలియా 28 రన్స్ చేసింది. ఆ తర్వాత వర్షం అంతరాయం వల్ల మ్యాచ్‌ను నిలిపేశారు. రెండో రోజు ఆట భారత కాలమాన ప్రకారం ఉదయం 5.20 నిమిషాలకు ప్రారంభంకానున్నది. రేపు 98 ఓవర్లు బౌలింగ్ చేయాల్సి ఉంటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 'లంచ్ కొస్తావా మంచె కొస్తావా' పాటకు స్టెప్పులేసిన రాజమౌళి దంపతులు..

ప్రముఖ సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్. కీరవాణి ఇంట్లో పెళ్లి సందడి నెలకొన్న విషయం తెలిసిందే. ఆయన చిన్న కుమారుడు శ్రీ సింహా త్వరలో ఓ ఇంటివాడు కాబోతున్నాడు. సీనియర్ నటుడు మురళీ మోహన్‌మనవరాలు రాగ మాగంటి వివాహం చేసుకోబోతున్నాడు. ఇప్పటికే వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ గ్రాండ్‌గా జరిగిన విషయం తెలిసిందే.దుబాయ్‌లో వీరి పెళ్లి జరగబోతుండగా.. ఈ పెళ్లి వేడుకకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్‌లో భాగంగా.. సంగీత్ వేడుక



జరుగగా.. ఈ వేడుకలో దర్శకధీరుడు రాజమౌళి తన డాన్స్‌తో అలరించాడు. అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి సినిమాలోని 'లంచ్ కొస్తావా మంచె కొస్తావా' పాటకు రాజమౌళి దంపతులు కలిసి స్టెప్పులేశారు. ఎప్పుడు సినిమాలతో బిజీగా ఉండే రాజమౌళి తన భార్యతో కలిసి సరదాగా డాన్స్ చేయడంతో ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# అరెస్ట్‌తో అల్లు అర్జున్‌కు తెలంగాణ ప్రభుత్వం రిటర్న్ గిఫ్ట్..! రేవంత్ సర్కారుపై రాంగోపాల్ వర్మ సెటైరికల్ ట్వీట్..!






టాలీవుడ్ స్టార్ నటుడు అల్లు అర్జున్ అరెస్ట్ వ్యవహారంపై ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం తీరుపై ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి బన్నీ గొప్ప బహుమతి ఇస్తే.. అరెస్ట్ చేసి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చిందంటూ విమర్శించారు. 'తెలంగాణ నివాసి అయిన అల్లు అర్జున్ భారత్‌లోనే బిగ్గెస్ట్ స్టార్. భారతీయ సినిమా చరిత్రలో భారీ హిట్ కొట్టి రాష్ట్రానికి గొప్ప బహుమతి అందిచారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆయనను జైలుకు పంపి బన్నీకి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చింది' అంటూ రాంగోపాల్ వర్మ ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఆయన చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌ను అరెస్టు చేసిన సమయంలో రాంగోపాల్ వర్మ స్పందించారు. అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేసిన అధికారులకు నాలుగు ప్రశ్నలు సంధించారు. పుష్కరాలు, బ్రహ్మోత్సవాల్లో తోపులాటలో భక్తులు పోతే దేవుళ్లను అరెస్ట్ చేస్తారా? ఎన్నికల ప్రచారాల తొక్కిసలాటల్లో ఎవరైనా చనిపోతే రాజకీయ నాయకులను అరెస్ట్ చేస్తారా? ప్రీ రిలీజ్ ఫంక్షన్స్‌లో ఎవరైనా పోతే హీరో, హీరోయిన్లని అరెస్ట్ చేస్తారా..? భద్రత ఏర్పాట్ల అంశం పోలీసులు, ఆర్గనైజర్లదే తప్ప సినిమా హీరోలు, ప్రజా నాయకులు ఎలా కంట్రోల్ చేయగలరు? అంటూ ప్రశ్నించారు. ఇదిలా ఉండగా.. సంధ్య థియేటర్ కేసులో శుక్రవారం అల్లు అర్జున్ అరెస్టయ్యారు. ఈ కేసులో నాంపల్లి కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. తెలంగాణ హైకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయం తెలిసిందే. బెయిల్ పత్రాలు సకాలంలో అందడం ఆలస్యం కావడంతో అల్లు అర్జున్ శనివారం చర్లపల్లి జైలు నుంచి విడుదలయ్యారు.

# అల్లు అర్జున్ విడుదలపై ఎమ్మెల్యే దానం కీలక వ్యాఖ్యలు




**హైదరాబాద్ :** టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ విడుదలపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్ జైలు నుంచి విడుదల అవడంతో.. ఆయనకు న్యాయం జరిగిందన్నారు. అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం కొంత బాధ కలిగించిందన్నారు.అల్లు అర్జున్ ప్యాన్ ఇండియా హీరోనే కాదు ప్రపంచ హీరో అని దానం అన్నారు. ఆయన మాకు బంధువు కూడా అవుతారు.అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడంతో విచారం వ్యక్తం చేశాను. మొత్తానికి బెయిల్ దొరకడం సంతోషకరం. అల్లు అర్జున్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు గుర్తింపు తెచ్చారు. ఆయన సినిమాలను ప్రపంచ వ్యాప్తంగా ఆదరిస్తున్నట్లు మీడియా ద్వారా తెలిసింది. ఏదేమైనప్పటికీ అర్జున్ అరెస్ట్ కావడం దురదృష్టకరమైన సంఘటనగా నేను భావిస్తున్నానని దానం నాగేందర్ వ్యాఖ్యానించారు.

# ఈ ఘటనలో మీడియా తప్పు లేదు : మంచు మనోజ్

మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఇప్పటికే ఈ ఘటనకు సంబంధించి



మోహన్ బాబు క్షమాపణలు తెలుపగా.. తాజాగా ఈ విషయంపై నటుడు మంచు మనోజ్ స్పందించాడు.ఈ ఘటనలో మీడియా తప్పు లేదు. నిస్సహాయ స్థితిలో నేను మీడియాను లోపలికి తీసుకువెళ్లాను. మా ఇంట్లోకి నన్ను అనుమతించకపోవడంతోనే మీడియా ప్రతినిధులను వెంటబెట్టుకుని తీసుకువెళ్లా. లోపలికి వెళ్లిన అనంతరం తనపై దాడి జరిగింది. ఈ ఘటనలో అసలు మీడియా తప్పు లేదు అంటూ మనోజ్ చెప్పుకొచ్చాడు.

# అక్కినేని ఫ్యామిలీ నుంచి అల్లు అర్జున్.. ఈ ఏడాది టాలీవుడ్‌ని కుదిపేసిన వివాదాలు ఇవే.!

నాగార్జునతో, అల్లు అర్జున్, మంచు మోహన్ బాబు లాంటి అగ్ర నటులతో పాటు, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్, దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఈ ఏడాది వార్తల్లో నిలిచారు. నాగార్జున ఎన్ కన్వెన్షన్‌తో కుల్చడంతో మొదలైన ఈ వివాదం ఆ తర్వాత అక్కినేని ఫ్యామిలీపై కాంగ్రెస్ నేతలు చేసిన సంచలన వ్యాఖ్యలు ఆ తరువాత లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్ అరెస్ట్ అవ్వడం.. జర్నలిస్ట్‌లపై మోహన్ బాబు దాడి చేయడం.. చివరిగా అల్లు అర్జున్ అరెస్ట్ ఇలా ఒక్కో వివాదం దేనికదే ప్రత్యేకంగా నిలిచింది. అయితే ఈ ఏడాది తెలుగు సినీ పరిశ్రమలో జరిగిన వివాదాలు ఒకసారి చూసుకుంటే.నాగార్జున ఎన్ కన్వెన్షన్‌తో మొదలు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సినీ ప్రముఖులను టార్గెట్ చేస్తున్న విషయం తెలిసిందే. మొదటగా చెరువును కబ్జా చేశారంటూ అగ్ర నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌తో కూల్చారు. దీనిపై నాగార్జున స్పందిస్తూ.. నేను ఏ చెరువును ఆక్రమించి కట్టలేదు. ఈ విషయంలో న్యాయం దొరికేవరకు పోరాడతాను అంటూ నాగార్జున వెల్లడించాడు. ఈ వివాదం ముగియకముందే అతడి ఫ్యామిలీపై అటాక్ చేశారు కాంగ్రెస్ నాయకులు



అక్కినేని ఫ్యామిలీపై కొండ సురేఖ వ్యాఖ్యలుఅయితే ఈ వివాదం సద్దుమణగకముందే.. అక్కినేని ఫ్యామిలీపై సంచలన ఆరోపణలు చేసింది అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ. నటులు నాగ చైతన్య, ఆయన మాజీ భార్య సమంతల విడాకులు తీసుకోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు కారణమని ఆమె ఆరోపించింది. అంతేగాకుండా.. కేటీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేస్తూ రకుల్ ప్రీత్ సింగ్‌ను కూడా ఈ వివాదంలోకి లాగారు. అయితే కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సినీ పరిశ్రమ మొత్తం కొండ సురేఖపై దుమ్మెత్తిపోసింది. అగ్ర నటులు చిరంజీవితో పాటు నాగార్జున, వెంకటేశ్, ఎన్టీఆర్, అల్లు అర్జున్, విజయ్ దేవరకొండ, సమంత, రకుల్ ప్రీత్ సింగ్ తదితరులు ఈ వ్యాఖ్యలను ఖండించారు. దాంతో దిగొచ్చిన మహిళా మంత్రి అక్కినేని కుటుంబానికి, సమంతకు క్షమాపణలు తెలిపింది. ఈ విషయంపై నటుడు నాగార్జున అక్టోబర్ 4న మంత్రిపై నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. ప్రస్తుతం ఈ కేసుపై విచారణ జరుగుతుంది.బెంగుళూరు రేవ్ పార్టీ.. హేమ అరెస్ట్‌బెంగుళూరు రేవ్ పార్టీ కలకలం రేపిన విషయం తెలిసిందే.


హైదరాబాద్‌కు చెందిన వాసు అనే వ్యక్తి బర్త్ డే పార్టీని బెంగుళూరు జీఆర్ ఫామ్‌హౌస్‌లో ఏర్పాటు చేయగా.. ఈ వేడుకకు టాలీవుడ్‌తో పాటు ఇతర ఇండస్ట్రీల నుంచి 150 మందికి హాజరు అయినట్లు సమాచారం. 'సన్‌సెట్ టు సన్‌రైజ్ విక్టరీ' పేరుతో ఏర్పాటు చేసిన పార్టీలో తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో భారీ డీజే సౌండ్ రావడంతో పొరుగు వారు ఫిర్యాదు చేశారు.

# భారతీయ సినిమాకు రాజ్‌కపూర్ అందించిన సేవలు ఎనలేనివి : పవన్‌కల్యాణ్




**అమరావతి :** భారతీయ సినిమాకు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, పద్మభూషణ్ గ్రహీత రాజ్‌కపూర్ చేసిన కృషి ఎనలేనిదని ఏపీ డిప్యూటీ సీఎం, ప్రముఖ సినీనటుడు పవన్‌కల్యాణ్ అన్నారు. రాజ్‌కపూర్ శత జయంతిఉత్సవాల సందర్భంగా పవన్‌కల్యాణ్ ట్వీటర్ వేదిక ద్వారా నివాళి అర్పించారు.' ది షోమ్యాన్ ఆఫ్ ఇండియన్ సినిమా' గుర్తింపు పొందిన రాజ్‌కపూర్ భారతీయ సినిమాకు అందించిన అపారమైన సేవలకు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందని పేర్కొన్నారు. తన అసాధారణమైన నటనతో హిందీ చిత్ర పరిశ్రమను పునర్నిర్మించారని తెలిపారు.మూడు జాతీయ అవార్డులు, 11 ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సొంతం చేసుకుని అంతర్జాతీయ గుర్తింపు పొందారని కొనియాడారు. అతని టైమ్‌లెస్ క్లాసిక్ ' ఆవారా' మూవీ నేటికి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తూనే ఉందని తెలిపారు. కపూర్ కుటుంబం రాజ్‌కపూర్ వారసత్వాన్ని నిలబెట్టిందని కొనియాడారు.

# మాస్ అవతార్‌లో అల్లరి నరేష్.. ఇంట్రెస్టింగ్‌గా 'బచ్చల మల్లి' ట్రైలర్




నటుడు అల్లరి నరేష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'బచ్చల మల్లి'. ఈ సినిమాకు సుబ్బు మంగాదేవి దర్శకత్వం వహిస్తుండగా.. హాస్యా మూవీస్ పతాకంపై రాజేశ్ దండా, బాలాజీ గుత్తా నిర్మిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతాన్ని సమకూర్చనున్నాడు. ఇందులో నరేష్‌కి జోడీగా అమృత అయ్యర్ కనిపించనుంది. ఈ మూవీని డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్.1990 నేపథ్యంలో సాగే ఈ కథలో నరేష్ మాస్ అవతార్‌లో కనిపించబోతున్నాడు. తుని ప్రాంతంలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని మేకర్స్ తెలిపారు. నాంది తర్వాత మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో నరేష్ కనిపించనుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి.

# నీ నుంచి ఎంతో స్ఫూర్తి పొందాను.. రానాకు సమంత బర్త్‌డే విషెస్

రానా దగ్గుబాటి పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనకు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇదే సమయంలో సినీ సెలబ్రిటీలు సైతం రానాకు విషెస్ తెలుపుతున్నారు. ఈ క్రమంలో స్టార్ నటి సమంత సైతం రానాకు ప్రత్యేకంగా బర్త్‌డే విషెస్ తెలియజేశారు.'హ్యాపీ బర్త్ డే రానా. నువ్వు చేసే ప్రతి పనిలోనూ వంద శాతం ఫోకస్ పెడుతుంటావు. ఈ విషయంలో నీ నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందాను. నేను



ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడు ఆశీర్వాదులు నీకు ఎప్పుడూ ఉండాలి' అంటూ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.కాగా, రానా ప్రస్తుతం సరికొత్త టాక్ షోతో ప్రేక్షకులను అలరిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'నం1 యారి' అంటూ ఓటీటీలో సందడి చేసిన రానా.. ఇప్పుడు 'ది రానా దగ్గుబాటి షో' అనే పేరుతో అభిమానులను అలరిస్తున్నాడు. ఈ షో ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో నవంబర్ అవుతోంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861